Regd ... ర్దాదు ౧౯ వ తేది సోమవారము

వెల ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ వృషసం॥ర జ్యేష్ఠ బ॥ ౧౪ (౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౧౪

జర్మనీ తుర్కీలకు స్నేహసంధి

యుద్ధకాండ

జూను ౧౯ నుండి ౨౧ వరకు వార్తలు

జర్మను తుర్కీ సంధి

ఈవారము వచ్చినవార్తలలో జర్మనీ తుర్కీలకు జరిగినసంధి చాలముఖ్యమయినది. ఇక మీదట జర్మనీ తుర్కీ దేశములు పరస్పరముగ స్నేహము గనుంచునట్లుగను, యీ స్నేహసంధి ౧౦ యేండ్ల వఱకు వర్తించునట్లును సంధిగావించుకొన్నారు. జర్మనీపక్షాన ఫాన్ పేపెన్ గారును. తుర్కీపక్షాన సారాజోగ్లో గారును సంధిపత్రముపై సంతకములుచేసినారు. ఇది గతబుధవారం నాడు జరిగింది. అందలిముఖ్యాంశములేమనగా ఉభయదేశాలును ఒకరిపైనొకరు ఆక్రమణగాని ఒత్తిడిగాని చేయకూడదు. ఉభయులకును వర్తించునట్టి సమస్యలపైన స్నేహభావంతో పరిష్కారము చేసుకుంటూ రావలెను. ఉభయదేశాల ఆర్థిక సంబంధాలను బాగావృద్ధిచేయవలెను. ఈసంధి విషయించి సారజోగ్లు యిట్లభిప్రాయమిచ్చినాడు: ఆ దేశశాబ్దములనుండి తుర్కీకిని జర్మనీకిని రెండున్నరను వైరుధ్యముకలిగియుండలేదు. ఉభయులు స్నేహభావముతో వర్తించియుండిరి. ముందుకాలములోనూ అట్లేవర్తించుటకై యేర్పాటుచేయబడినది, నా మిత్రుడయిన పేపన్ యీసంధికై ప్రత్యేకమయిన కృషిచేసియున్నారు. ఉభయదేశాలలోను ఈమిత్రత్వము బాగా స్థిరపడుటకై పత్రికలద్వారా రేడియోద్వారా ప్రచారముచేయుటకై ఏర్పాట్లుచేసికొనిరి, ఉభయదేశాలకును ఇతరదేశాలతో యిదివరలోనుండిన సంబంధాలకును యీసంధికిని సంబంధముండదు.

ఈసంధినిగురించి ఇంగ్లాండులోను అమెరికాలోను నానావిధములయిన అభిప్రాయములీయబడుచున్నవి. తుర్కీవారు జర్మనువారి ప్రోద్బలంచేతను బెదిరింపులచేతను ఈసంధికొప్పుకొనిరేకాని వారిస్వబుద్ధిచే అట్లుచేసెడివారుకారు. ఈసంధివలన తుర్కీకిని యింగ్లండుకునుగల సంబంధములో మార్పేమియురాలేదు.

సిరియాయుద్ధము

సిరియాయుద్ధము తీవ్రరూపము దాల్చినది. ఫ్రెంచిసైన్యమతీవ్రముగా ప్రతిఘటించుచున్నది. ఒక ఫ్రెంచియుద్ధనావముంచబడినది. గ్రీకుయొక్క కొన్ని నావలు ఇంగ్లీషువారికి సహాయముగా సిరియాకుచేరినవి. ఇంగ్లీషుసేనలు సిరియాలోనిడెమిష్కు నగరమును ముట్టడించినవి, నగరములో ఫ్రెంచి సేనలకు డెంట్సు అనుసేనాని నడుపుచున్నాడు. అతను సైన్యయుక్తముగా లోబడునట్లుగ ఇంగ్లీషుసైన్యము నోటీసిచ్చినది. డెంట్సులోబడలేదు. ఇంగ్లీషుసేన దిమిష్కుకు ౮ మైళ్లదూరముందున్న 'మిజే' అనుస్థలమునుపట్టుకొన్నది. ౧౯ జూను నాడు ఇంగ్లీషుసైన్యము దిమిష్కునగరమును ముట్టడించినది. ఫ్రెంచిసేన యిదివరలోచూపనట్టి ప్రతిఘటనను బాగాచేయుచున్నది. దిమిష్కుచుట్టునున్న స్థలాలు ఇంగ్లీషువారివశమయినవి.

అమెరికాజర్మనీలసంబంధము

అమెరికాలో నివాసముచేయు జర్మనులందరికిని ప్రభుత్వము సెలవులేకయే దేశమువిడిపోరాదని సెలవిచ్చినారు. జర్మనుల ద్రవ్యమును జప్తిచేయుసందర్భములో నీయాజ్ఞ కావింపబడినది అమెరికాసంయుక్తరాష్ట్రములయొక్క పరిమాణముల మట్టును అమెరికాలో జర్మనులెవ్వరును తప్పించుకొనిపోకుండునట్లు కావలిసినయేర్పాటుచేయుచున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రములలో [illegible] ౩౩౦౦౦౦ జర్మనులున్నారు. అమెరికాలో జర్మనీవారియొక్క రాయబారి కాన్సిలువర్గము ఉంటూ ఉండెను. అట్టికాన్సిలుకార్యాలయమును తీసివేయుటకై అమెరికా ప్రభుత్వమువారాజ్ఞాపించియున్నారు. ఎందుకనగా ఈజర్మనుకాన్సిలువర్గము అమెరికాలో చాలాకుట్రలుచేసినట్లు రూజువెల్టుఅధ్యక్షుడు ప్రకటించినాడు. అందుపై జర్మనువారు ఆక్షేపణతెల్పినారు కాని అమెరికావారు దానినిలెక్కచేయలేదు. అందుపైజర్మనీలోను యిటలీలోను జర్మనీవారాక్రమించుకొనిన యితరదేశాలలోను ఉండినట్టి అమెరికావారి రాయబారివర్గమును వెళ్ళగొట్టియున్నారు. అమెరికారాయబారివర్గము పైదేశాలలో చాలాకుట్రలుచేసియుండెనని జర్మనువారుకూడా ఆరోపణలు చేసియున్నారు. అమెరికాలోని ఒకవిద్యాపీఠము చర్చిలుప్రధానికి గౌరవ సాహిత్యబిరుదమును ప్రసాదించినది. అందుపై ఇంగ్లాండులోని ఆక్సుఫర్డువిద్యాపీఠమువారు అమెరికాఅధ్యక్షులగు రూజ్వెల్టుగారికి డా బిరుదమును ప్రసాదించియున్నది. ఆసందర్భములో రూజ్వెల్టుఅధ్యక్షులు సర్వమానవప్రపంచము జ్ఞాపకముంచుకొనదగిన యుత్తమనీతివాక్యములను ఈవిధముగ [illegible] బుచ్చిరి. మేముకూడ స్వాతంత్ర్య వాతావరణములో జన్మించినాము, స్వాతంత్ర్యమునిల్పుకొనుటకు సర్వవిధములను పోరాడగలము. మోకాళ్ళపైజీవించుటకన్న కాళ్ళపైనిలబడి చావవలెనుగుట నభిలషించెదము.

"We too are born to freedom, are willing to fight to maintain freedom and would rather die on our feet than live on our knees'

హాలిఫాక్సు ప్రభువుగారు ఆక్సుఫర్డువారిచ్చిన బిరుదమును రూజ్వెల్టుగారికి అందజేసిరి-

మధ్యధరా సముద్ర రంగము

ఇంగ్లీషుసైన్యము ఈజిప్టులోని సొల్లుంనుండి జర్మను యిటాలియనుసైన్యమునుతరిమివేయుటకై చాలాప్రయత్నములు చేయుచున్నది. శత్రువులకు యింతవరకేగొప్పనష్టమును కలిగించినవి- ఆ ప్రాంతములోనే కపుజో అనుస్థలమును యింగ్లీషుసైన్యంపట్టుకొనినది- సొల్లుంప్రాంతంలో ఉభయవర్గాలకును మహా ఘోర యుద్ధం జరుగుచునేయున్నది-కాని ౧౭ జూను నాడు ఇంగ్లీషుసైన్యము మరికొంతవెనుకకుమరలినది-శత్రువులయొక్క ౨౦౦ విమానాలు నష్టమయినవి-

జర్మనీ రష్యా సంబంధము

మరల జర్మనీకి రష్యాకును యుద్ధము యిప్పుడో అప్పుడో జరుగనున్నదనియు రుమేనియావారు రష్యాపై యుద్ధప్రకటనచేసినారనియు అప్పుడే ౧౫ స్థలములుమీదుగా జర్మను సేనలు రష్యా సరిహద్దులను దాటి రష్యాపై యుద్ధముచేయుచున్నవనియు, ఇట్టి యుద్ధముకొరకే జర్మనీవారు తుర్కీతో సంధి చేసికొనిరనియు,మితిమీరినవదంతులు బయలుదేరినవి-

ఇంగ్లండులోని పరిస్థితులు

ఇంగ్లండుప్రభుత్వంవారు యుద్ధపు ఖర్చులకై ౧౦౦౦కోట్లరూపాయలు మంజూరు చేయదలచినారు- ఇదివరలో హిట్లరు ముఖ్య సహాయకుడైన హెస్ అనువాడు యింగ్లండును చేరుకొనియుండెను- అతనివిషయమై వివరాలేమియు ప్రభుత్వమువారింతవరకు ప్రకటించకపోయిరి. కాని అమెరికా ప్రభుత్వమునకుమాత్రం రహస్యముగా తెలుపుచుండిరి. అందుపై పార్లమెంటులో మరలచర్చలుబయలుదేరినవి కామన్సుసభ్యులు కొందరు నానావిధాలుగా ప్రశ్నించిరి. హెస్, ఏదో రాయబారముమీద వచ్చియుండెననియు జర్మనులలో యింగ్లీషువారు చేరకుండిన జర్మనులు రష్యావారితో చేరి ఇప్పుడు బెదిరించుటకై వచ్చినాడనియు, అమెరికాకుమాత్రము తెలుపుచు యింగ్లీషువారికేమీ తెలపకపోవుటకు కారణమేమి యని [illegible] సర్వసిద్ధముగా చాలా ప్రశ్నలువేసిరి. ప్రభుత్వ[illegible] తరపున బట్లరుగారు జవాబిచ్చుచు ప్రభు[illegible] కొన్ని కారణాలచేత మౌనంవహించి[illegible] యుండెదరనియు ఇప్పుడు హెస్సును రాజకీయ [illegible] నిర్బంధించి యున్నారనియు అమెరికా[illegible] విషయం తెలుపుటలో ప్రత్యేక కారణము[illegible] ఇప్పుడింతకంటెయెక్కువ తెలుపజాలను [illegible] బట్లరుగారు జవాబిచ్చిరి.

[illegible] అట్లాంటిక మహాసముద్రంలో ఇంగ్లీషువారి [illegible] చాలానష్టము కలుగుచున్నందున ప్రజల [illegible] ప్రబలుచున్నదనియు ఆ౦దుచేతప్రభు[illegible] యథార్థపరిస్థితులన్నియు బయటపెట్టవలెనని కొందరు పార్లమెంటుసభ్యులుకోరిరి. [illegible] ప్రభుత్వమువారు అన్నివిషయములను ఇక ముందుకు చెప్పుచుండుట కవకాశములేదనియు పార్లమెంటు [illegible] ఒకరహస్యసమావేశముకావించి అందు [illegible] అన్నియు తెలుపుకొందుమనియు సమాధానమిచ్చిరి. చర్చిలు ప్రధానిగారిపై యుద్ధనవవర్తిరోధము చాలా యెక్కువయినదనియు మున్ముందు ఒక చిన్న యుద్ధమంత్రాంగవర్గము నేర్పరచవలెనని బ్రిటిషుపత్రికలు అభిప్రాయపడుచున్నవి. ఇంగ్లండులో ఒకశాస్త్రవేత్త ఒక క్రొత్తయంత్రమును కనిపెట్టినాడు. రాత్రిపూట వచ్చునట్టి జర్మనువిమానములను రేడియోద్వారా కనిపెట్టి యీయంత్రము వాటిని నాశముచేయునట. అదొకరహస్యయంత్రమని ఇంగ్లీషుప్రభుత్వమువారు ప్రకటించినారు. ప్రభుత్వమువారు ఈ యంత్రముయొక్కరహస్యము నే విశ్వాసముతో బయటపెట్టకూడదని తమప్రజలకు హెచ్చరిక చేసినారు. ఈసందర్భమున నొక పార్లమెంటు సభ్యుడు "యిట్టియంత్రము జర్మనువారివద్ద లేదట్లేనా" యని విచారించగా అందుపై ప్రభుత్వపక్షాన యిట్లు జవాబియ్యబడెను. "శాస్త్రవిషయాలు ప్రపంచములోని శాస్త్రజ్ఞులందరికి తెలిసియుండును, జర్మనువారీయంత్రమును ఉపయోగించుచున్నట్లు కనబడుచున్నది. ఇటీవల జర్మనీమీదికిపోవుచున్నట్టి ఇంగ్లీషు విమానాలనష్టమెక్కువగుచున్నది. అందుచేతవారి వద్ద అట్టియంత్రమున్నదేమోయని యనిపించుచున్నది."

ఇతర విషయాలు

జర్మనీవారు జేనస్ అను పోలిష్ జగద్విఖ్యాత వ్యాయామఖేలకుని చాలఘోరముగహింసించిచంపివారని తెలియవచ్చుచున్నది. బెల్జియం రాజుగా ఉండిన లియోపాల్డు జర్మనువారుచెప్పినట్లు వినుటలేదనియు అందుచేతఅతనిని జర్మనులు ఖైదులో ఉంచినారనియు తలపబడుచున్నది

జర్మనులు ఐర్ ముఖ్యపట్టణమగు డబ్లినునగరముపై బాంబులు వేసినందుకు తమవిచారమును తెల్పుచు అందుకైనష్టపరిహారము నిత్తుమని తెలుపుకొన్నారు,

హాలెండు దేశానికిలోబడిన పశ్చిమ ఇండియా దీవులకు యుద్ధానంతరము స్వాతంత్ర్యమిత్తుమని ఆదీవుల గవర్నరు ప్రకటించినాడు. ఐర్ దేశములో ఆహారపదార్థములు చాలతక్కువయినవని అచటివారాందోళన పడుచున్నారు.

జపానునుండి ౫౩ యుద్ధనావలు,దక్షిణమునకు ప్రయాణమయినవని వాటినిచూచినవారు ప్రకటించుచున్నారు. మధ్యధరాసముద్రములో ఒకజర్మను నావ సైనికులతీసికొనిపోవుచు ఇంగ్లీషువారిచే ముంచబడినది.

మాంట్ క్రిస్టో అను మధ్యధరాసముద్రములోని ద్వీపమునకు ఒకప్రత్యేకమయిన రాజునేర్పాటుచేసి ప్రత్యేకరాష్ట్రముగా దానిని, నిర్ణయించడమయినది.

తాండూరులో జన నష్టము

౨౦౦౦ పైగా చనిపోవుట

తాండూరుగుల్బర్గా జిల్లాలోని జాగీరు: దానిసమీపములో ౨ మైళ్లదూరమున కోతలాపూరు అనుగ్రామమున్నది. అచ్చటఎల్లమ్మజాతర ఒకటిజరుగును. సుమారురెండువారాలక్రిందట ౧౦వేలమందికిపైగా ఆజాతరకువెళ్ళిరి. అచ్చటిభావిలోని నీరు జాతరకుపోయినవారుత్రాగగా చాలామందికి కలరాజాడ్యముకగిలినదనిచెప్పబడుచున్నది. కొడంగల్, కోస్గి, చించోలి, తాండూరు, మరియు చుట్టుపట్లనుండే గ్రామాలవారు యీజాతరకువెళ్ళియుండిరి. ఈగ్రామాలలో అంతటను యీకలరాజాడ్యము వ్యాపించినదని చెప్పుచున్నారు. ఈ సంవత్సరము వైశాఖశు౧౫నుండి జ్యే॥శు౧౫వరకు జాతరజరిగినదని జాతరయొక్క తుదివారములో యీజాడ్యము వ్యాపించినదని చెప్పబడుచున్నది. ఈజాడ్యము చాలతీవ్రరూపముదాల్చుటచే జనులు [illegible] చాలమందిచనిపోయినట్లు తెలియవచ్చినది. కొన్నిశవాలకు శవసంస్కారాలు కాలేదు- కొన్నికుటుంబాలలో అందరును చనిపోయిరి, చాలామందిపిల్లలు [illegible] జాతరకుపోయినపశువులుకూడా రోగముబచ్చి చాలవరకుచనిపోయినవి- చించోలిడాక్టరుగారొకరు కొందరికి చికిత్సచేసినారు- రెండుమూడుదినముల లోపలనే ౨వేలమందికిపైగా చనిపోయిరి- ఈసంగతిప్రభుత్వమువారికి తెలియగనే హైదరాబాదు నుండి, గుల్బర్గానుండియు వైద్యసహాయముచేయించినారు, చుట్టుపట్లగ్రామాలలోనిబావులలో క్రిములను చంపుమందులను వేయించినారు, జనులకుటీకాలువేయించినారు- ఆర్యసమాజమువారు శ్రద్ధతీసుకొని వైద్యాదిసహాయముజేయుచున్నారు. ఈకలరాజాడ్యము ౧౦మైళ్ళవరకుకూడా వ్యాపించినదనిచెప్పుచున్నారు- ఒకకుటుంబములో౧౫మందియుండిరట, అందరకందరూ చనిపోయినారు- ప్రభుత్వమువారిశ్రద్ధవలన జాడ్యవ్యాప్తికొంచెం అణచివేయబడుచున్నది- ఈజాడ్యవిషయములో ప్రభుత్వమువారు విచారణజేయించవలెనని పలువురు కోరుచున్నారు-

శిల్పశాలా ప్రారంభోత్సవము

ప్రధానామాత్యులు జరిపించుట

౧౭-అమర్దాదునాడు హైద్రాబాదు నగరములో శిల్పశాలాప్రారంభోత్సవము రై.ఆ. సర్ అక్బర్ హైదరీ ప్రధానామాత్యులంగారిచే జరుపబడెను-ఆసందర్భములో [illegible] వారిచ్చిరి-

ఈదినం ఈఉత్సవమునుజరుపుటలో [illegible] చాలాఆనందము కలుగుచున్నది-కళావిద్యల[illegible] స్థానములో ఇదొకముఖ్యకార్యము- [illegible] రాజ్యములో ప్రతి యభివృద్ధికూడా [illegible] మైనట్టిది-నానిధికూడాను, కళాపోషణ [illegible] లకు ఉత్తమజీవితమునుగరపును-దీనికలనివారు [illegible] కుశలత, బుద్ధిని కాగను పెంపొందును- మనరాష్ట్రములో ఔరంగాబాదు పటణ, ఎల్లోరా అజంటా మున్నగుచరిత్రప్రాంతాలలో శిల్పాలుకొదువలేదు,మొట్టమిలుగల ప్రాచీనశిల్పములు సౌందర్యముగానుంచుకొని కళాభివృద్ధిని పొందవలెను. విద్యార్థులఅదృష్టముచేత ఎల్లోరా అజంటాలలో పనిచేసినఉత్తములైన ప్రధానోపాధ్యాయులు దొరికినారు-విద్యార్థులు బాగా శ్రమించవలెను. శ్రమచేత ఎట్టికఠినకార్యాలైనను సాధింపబడును. మీరు దేశసేవకు పనికివత్తురుగాక-

ఆంధ్రకేసరి యింటిసోదా

౧౧అమర్దాదునాడు హైదరాబాదునగర పోలీసువారు ఆంధ్రకేసరిసంపాదకులైన హనుమంతరావుగారియింటిని సోదాచేసినారు, నిషిద్ధములయిన తెలుగుగ్రంథాలేమయినకలవేమోయని [illegible] కినారు. కానిఅట్టివేమియుదొరకలేదు.

సత్యాగ్రహులకు కఠిన నియమములు

గాంధీగారి క్రొత్త పద్ధతి

మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీఅధ్యక్షుడుఅగు డి. కె. గోసావి, పూనావాస్తవ్యుడు. డా. లాగూ గారలు ౧౫వ తేదీ గాంధీగారిని దర్శించి సంభాషించిరి. ఆసంభాషణలో గాంధీ గోసావిగార్లకు జరిగిన ముచ్చటలీక్రింద ప్రకటింపబడుచున్నవి.

గోసావి:- మహారాష్ట్ర సత్యాగ్రహుల జాబితా ౧౧౦౦ కి_ఇలోను ౧౫౦ పేర్లు మాత్రమే సత్యాగ్రహమున కనుమతింపబడినది. ఇందలి యభిప్రాయ మేమి?

గాంధీగారు:_ఇకనుంచి సత్యాగ్రహుల జాబితాను అంగీకరించేవిషయంలో ఒక క్రొత్త పద్ధతి త్రొక్కతలచినాను. రాష్ట్ర కాంగ్రెసుసంఘమువారు సత్యాగ్రహాకాంక్షుల జాబితాను నాఅంగీకారంకొరకు నావద్దకుపంపిన తేదీమొదలు అట్టిసత్యాగ్రహులు తమస్వంతకార్యాలనువదులుకోవాలి. వారు మొదలు, నిర్మాణకార్యక్రమంలోఉండే ౧౩విషయాలలో ఒకదానిలోకాని అంతకెక్కువ వానిలోగాని శ్రద్ధాపూర్వకంగాపనిచేస్తూఉండాలి_౧౯౪౦ అగస్టునెల ౨వ తేదీ హరిజనసంచికలో. నిర్మాణకార్యక్రమముయొక్క అంతరార్థములు" అనే వ్యాసం ఒకటి ప్రకటింపబడినది. దానిలో బోధింపబడినప్రకారం ఆయావిషయాలలో పనిచేయుటంలో ప్రతిసత్యాగ్రహికి విశాలానుభవం యేర్పడివుండాలి. సత్యాగ్రహాభిలాషులగువారు ప్రతిరోజూతమదినచర్యను వ్రాస్తూఉండాలి-అందులోఆరోజు తాముచేసిన కార్యక్రమాన్ని వివరిస్తూఉండాలి-(౧౫రోజులకుగాని ౧నెలకుగాని ఒకమారు అప్రస్తుతాను) రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు తాకీదును పంపుతూఉండాలి-అవిచూసినపిమ్మట,తీర్మానించిన వారికి సత్యాగ్రహాచరణకు అనుమతిస్తాను"

సత్యాగ్రహీయయినవారు కాంగ్రెసునండి కొట్టివేయడాన్ని కాంక్షింపరాదు_ ఈనియమం పెట్టినట్లయితే సత్యాగ్రహులసంఖ్య గాలి పోవటకరద్వారం వంటిది అవుతుంది అని నాకు తెలియును_కాని నాకు కావలసినది సంఖ్యకాదు. గుణముమాత్రమే. సంఖ్య యెంత క్షీణించినా నాకేమీ విచారంలేదు"

సావి:_ సత్యాగ్రహులు కారాగారవిముక్తులయినతర్వాత రాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షుడు వారివిషయమై చేయవలసినకర్తవ్య మేమయినకలదా?

గాంధీగారు:-అయ్యో! తప్పకుండాఉన్నది విముక్తులయిన వారందరూ మళ్ళీ సత్యాగ్రహము చేసి జైలుకు వెళ్ళవలసిందని రాష్ట్రసంఘాధ్యక్షుడు సత్యాగ్రహిని కోరాలి_

గోసావి:_ఇట్లా ఎంతకాలం జరుగుతుంది యీపని?

గాంధీగారు:_ ఆఖరికాలనిర్ణయానికి అవకాశంలేదు_మనగమ్యస్థానానికి మనంచేరేదాకా యిట్లా జరుగుతుండవలసినదే_ ఈసంఘర్షణ యింకా విజృంభిస్తుందనీ మనంయీఅవస్థలన్నిటినీ దాటవలెననీ నాహృదయం ఉద్బోధిస్తూఉన్నది. ఈవిషయంలో మనం ఆంగ్లేయులనుంచి ఒకగుణపాఠం నేర్చుకోవాలి. ఇంగ్లీషువారు ఎన్ని కష్టాలువస్తున్నా ఎన్ని అడ్డంకులుకలిగినా తమపదమునుండీ చలించకుండా పోరాడుచున్నారు_మనంకూడా మననీతిపథమునుండి తొలగకుండా వారికంటె యెక్కువపని చెయ్యాలి.

ప్రశ్న:_ మొదటినూత్రం ప్రకారం సత్యాగ్రహిగా చేరినయాతడు ఈ రెండవసూత్రమునందలి విధానంప్రకారం వర్తించడానికి అసమర్థుడనుకుంటే, అతనవలంబింపవలసిన గౌరవనీయమైన మార్గమేది?

జవాబు: అతనుధారాళంగా తనపేరును ఉపసంహరించుకోవచ్చును, గౌరవనీయంగా అట్లు ఉపసంహరించుకోనుటలో యెట్టి అవమానమును లేదు. నన్ను మాత్రం యెవరూ మోసంచేయరాదు' నను మోసం చేయడమంటే ఆశ్రితంచన దేశవంచన చేసుకోవడమే-గౌరవనీయుడైన ప్రతి పెద్దమనిషి తనపేరును ఉపసంహరించుకోవచ్చును, ఉపసంహరించుకోవాలి. అతను దేశానికిచేయగల ఇతరసేవలను చేస్తూవుండవచ్చును. అందువల్ల అతని కాంగ్రెసుసభ్యత్వం పోదు, కడకాలం వుంటుంది.

కాంగ్రెసుకు అతని సేవలుకావాలి, అతని సేవలను ప్రశంసిస్తు వుంటుందికూడాను. అయితే ఇప్పుడుమనమూహిస్తున్న సత్యాగ్రహుల జాబితాలోమాత్రం అతనుండుటకు వీలులేదు.

ప్రశ్న: మేము స్వచ్ఛందసేవకదళమును ప్రారంభించి వృద్ధిచేయవచ్చునా?

జవాబు: అన్నివిధాలా అట్లుచేయవచ్చును. వారు అకళంకమైన అహింసాసూత్రంమీదవర్తించువారై యుండుటయే ముఖ్యమైనషరతు. అహింసాతత్వంతో తనూ మెలుగుకూడదు. ఈవిషయంలో వారేమాత్రం వెనుకపడివున్నా సహించకూడదు. ఇంకొకషరతుఏమిటనగా అది కాంగ్రెసుకు అనుకూలంగా ఉండాలి. మరియు దానిమండి స్వతంత్రమైఉండాలి. అఖిలభారత వడుకునూలు సంఘం మొదలగువానివలె అదిఒకమాస్తరు సంబంధసంఘంగా వుండాలి.

ప్రశ్న- అస్వచ్ఛందసేవక సభ్యులలో ఎవడైనా అసాధారణసందర్భాలలో స్వయంరక్షణకొరకుయోగ్యమైనరీతిని హింసనుప్రయోగిస్తేఅతనిని సహించి మనంఆసంఘములో వుంచుకోవచ్చునా?

జవాబు: కూడదు. ఎంతమాత్రంకూడదు. కేవలంఅహింసాతత్వంమీద ఆధారపడినట్లు ప్రకటింపబడినఇట్టిసంస్థలో అట్టివారికొరకు ముందుమినహాయింపులేమీ చేసుకుంటకువీలులేదు, అటువంటివ్యక్తి ఆసంస్థను విడిచిపోవలసిందే.

ప్రశ్న: "అహింసతో హింసను ఎదిరించడం గొప్పపద్ధతి అదిసాధ్యం [illegible] హింసప్రయోగించినా, [illegible] నిలచినవారిని షమముసహించవచ్చును. కాని పిరికితనమనేది అనూహ్యం గర్హ్యంఅయినకార్య' మని తమరుఈవిషయంలో బోధిస్తూవుండిరి. కాని తమరిప్పుడుచెప్పనమాట తమపూర్వసిద్ధాంతంతో సరిపోకున్నది.

జవాబు: కాంగ్రెసుధర్మమును స్వీకరించగ అశక్తిని ఇంకాగణించలేకపోయినవారి నుద్దేశించి ఆసిద్ధాంతం చెప్పబడినది. అహింసాతత్వము మీద నిర్మించబడినసంస్థలసభ్యులపట్ల ఆమాత్రం వర్తించదు. అహింసాతత్వమును సవరించవలెనని కోరేవారు తమనేనాధిపతినైనా మార్చేసుకోవాలి. లేదా తామాసంస్థనుంచిఅయినా తొలగిపోవాలి.

ప్రశ్న: తమరు శాంతిసైన్యములను స్థాపించ కోరుతున్నారా?

జవాబు: నేనుతప్పకుండా కోరుచున్నాను_ కొంతకాలంక్రిందట (౧౯౩౮ జూన్ ౧౮ హరిజన్ చూడుడు) ఈవిషయమై నేనుకొన్ని నిర్దిష్ట సూచనలుచేశాను. అటువంటివారుచాలా తక్కువమంది దొరుకుతారని నాకుతెలుసును. అట్టిసంస్థలో మెంట్టమొదటిలో చేరగోరేవారు బహుతక్కువమందిఉంటారు. చాలా స్వల్పసంఖ్యతో ఒక్కనితోనైనాసరే, ప్రారంభం చెయ్యవచ్చును. అట్టిసంస్థను ప్రజాప్రభుత్వ [illegible] నడిపించడానికి వీలులేదు. ఒకనిర్దిష్టసంకల్పముతోకూడిన కొందరు మనుష్యుల సంఘమైమాత్రమే అదివుంటుంది. ప్రారంభములో చేరిన వారు సరియైనతరగతికి చెందినవారైయుండాలి వారికితగినవారు క్రమంగా అభివృద్ధిచేయవచ్చును.

పెంబర్తి జాగీరు

౮౧౦-౯-౧౯౪౦

ఇంతకుముందు గోలకొండపత్రికలో ౧౬౦ం ఢ్డపిల్లవాని పలాయనంఅని వ్రాసియుంటిమి కాని యింతవరకు అపిల్లవానిజాడచిక్కలేదు. యిప్పుడు తల్లితండ్రులు తినతిండిలేక అల్లాడుచుండిరి. ఇప్పుడు శేషాలలక్ష్మయ్యగుప్తగారియింటిలోనిఘోష చెప్పనలవికాదు.

గతసంవత్సరము వైశాఖమాసంలో ఓంకార కోటిపూజ స్థానిక వైశ్యుల కార్యదర్శకత్వముక్రింద చందాలువసూలుచేసిజరిపిరి_కాని యేఅటంకముచేతనో పూర్తికాక ఆగిపోయినందున కొంత ద్రవ్యమున్ను కొన్నిచందాలుమిగిలిపోయెను. ఇటీవలఓంకారకోటిద్రవ్యము వైశ్యులు దిగమ్రింగినారనేఅపవాద యిప్పటికిప్రబలంగ సాగిపోతునేయున్నది. అపవాదశమనార్థమై అన్నదానమును చేయవలెనని అప్పుడెప్పుడు చకినాల రాజయ్య గుప్తగారు వెలిబుచ్చుచుండిరి మూడు మాసములు గతించెను యింతవరకు ప్రయత్నించరు కారణం తెలియదు.

ప్రయివేటు పాఠశాల

౭_౮సంవత్సరములనుండి జరుగుచున్న ఒక పాఠశాలలో (౭౫)రువిద్యార్థులుచదువుకొనుచుండిరి. కొటికి౧౫దినములక్రిందట ప్రభుత్వపాఠశాల ప్రధానోపాధ్యాయులవారు ఒకనోటీసును పాఠశాలమూయవలసినదని యిచ్చిరి. పాఠశాల తెరచిన పంపనానూచేసెదమని బెదరించుచుండిరి_ ప్రస్తుతము పాఠశాలమాత్రము స్థానభ్రష్టత్వమొందినది. గ్రామంకెలుపల రెండవగ్రాము పొలిమేరలో యేడుయెనిమిదిరోజులనుండినడుపుచుండిరి. రాకపోకలకు విద్యార్థులు చాలకష్టపడుచుండిరి-దయామయులగు ప్రభుత్వమువారు బాలురక్షములనుపాటించి, పాఠశాలను పూర్వస్థానమందే యేర్పరచినచో బాగుండునని ప్రార్థించుచున్నాము-

రైల్వే బస్ వారి జాగ్రత్త

స్త్రీలకు ప్రత్యేకత్రోవ్ [illegible] అవసరమట

([illegible] ప్రయాణికుడు)

కొన్నిమాసములనుండి రైల్ వేబస్ అధికారులు, స్త్రీలకు బస్‌లో ప్రత్యేకత్రోవ అవసరం లేదని ఉత్తరువుచేసి, [illegible] నడుపోవుచున్న బస్‌లన్నిటిద్వారములబంధించి [illegible]పుచున్నారు. స్త్రీలకొరకు చాలాబస్సులలో వెనుకవైపుసీట్లుకలవు. ప్రత్యేకసీట్లున్నను, ప్రత్యేకత్రోవలేకుండ మూయబడుటవలన స్త్రీలు [illegible] పురుషులతోబాటు ముందటిద్వారముగుండ [illegible] ఎక్కి [illegible] వెనుక సీట్లవరకు ఇరుకైనత్రోవగుండ [illegible] పాసింజర్ లనుతోసుకుంటూ పోవలసివ[illegible]చున్నది, యీరీతి దిగునపుడు, ఎక్కునపుడు [illegible]వారికిచాలాశ్రమఅగుచున్నది. వెనుకద్వారముమూయబడినబస్సులు నిజాము బాదు, నిర్మల్ [illegible] బాదు మంచిరాలరోడ్లపై నడపబడు [illegible] రాష్ట్రమంతట యిదేఆచరణకు తేబడుచున్నది, [illegible]నుచున్నారు. వెనుకపాపుకింతవరకుసిబస్‌వా[illegible] పాతబస్సులకు [illegible] వెనుకదానిని కొన్ని[illegible] కాని రిపేరుకుపోయి వచ్చేవాటి ద్వారమున్న [illegible] తలుపులు బంధించివేయబడునట.

వెనుక [illegible] రాష్ట్రములో గోషాపద్ధతికలదు. గోషా[illegible] [illegible]టులేని స్త్రీలైనను పురుషులనెట్టుకుంటు [illegible]వుటకు సహించరు.

పురాణ కాలక్షేపము

వైశాఖబ౹౹౧ సోమవారం మొదలు జ్యేష్టబ౹౹[illegible] బుధవారంవరకు స్థానిక శ్రీ కంఠ మహాదేవాలయములో శేషాంతం కృష్ణమాచార్లగారిచే పురాణము శ్రవణానందముగా చెప్పబడెను- గ్రామస్థులు శ్రద్ధతోవచ్చుటము కడుప్రశంసనీయము కాలక్షేపానంతరము గ్రంథశాంతికై స్వర్గీయులైన కొత్తపల్లిసాంబయ్యగారి ధర్మపత్నియగు రామ్మగారు సమారాధన గావించిరి

సేవాదళ యాత్ర

(స్వకీయ విలేఖరి)

సూర్యాపేట ౧౬-౬-౪౧ నల్లగొండ:

చిలుకూరు ఆమ్లమ్లాంధ్రమహాసభకు సూర్యాపేట తాలూకానుండి ౨౦మందియువకులతో కూడిన సేవాదళంబయలుదేరి కాలినడక ప్రయాణముచేస్తూ మార్గమధ్యమునయున్న ప్రతిగ్రామములోను రైతు కూలీ గీతములుపాడుచుంటూ సభకు ఆరంభసమయానికి చిలుకూరుచేరుకొనియుండిరి.

ప్రసిద్ధగాయకులైన శ్రీయుత నరసింహారెడ్డి, శ్రీయుత సుబ్బారావు ప్రభృతులు "ప్రొగాల ప్రొగాల మాళ్లై కుథంకా" అంటూ ఎలుగెత్తి అత్యుత్సాహముతో పాడుచుండగ ౨౦మందియువకులు పల్లవినందిస్తూవుంటే ప్రతిమానవునకు హృదయము కదిలిపోయిందన్నమాట, ముఖ్యముగా రైతులందరూ కండ్లోపతిండాలుగావచ్చేవారు. యాత్రికులు ఒకగ్రామమునుండి మరియొకగ్రామమునకుపోతూవుంటే రైతులుపాటు ఆ ఆమాయకులు కూడాపాడుకుంటూ రెండుమైళ్ల దూరముకూడ సాగనంపేవారు,

నైజాంరాష్ట్రములో ఈవిధముగా ప్రచారము జపటానికి యిదేప్రథమప్రయత్నము అయినప్పటికీ వాలంటీర్లఉత్సాహమువల్ల యాత్ర దిగ్విజయంగాకొనసాగింది, ఈసేవాదళయాత్రకు ముఖ్యులుగానైన శ్రీయుత డాక్టరు విశ్వనాథశర్మగారు నాయకులైన శ్రీ సుబ్బారావుగారును కదుపండయులు:—

సదాశివ పేట

సనాతన ధర్మ మహాసభ

శ్రీసదాశివపేట వైశ్యసమాజముఖారి యాజమాన్యమున యీజ్యేష్ఠబ౧౧౪-౧౨ సరియైనగురువారమున౧౩౫౦ సోమమంగళవారములలో సదాశివపేట మెదకుజిల్లాయందు సనాతనధర్మసభజరుగును. ఉపన్యాసకేసరి ఉమామహేశ్వరశాస్త్రిగారు, పండితభీష్మదేవుశర్మన్నగువా రుపన్యసించెదరు.

కామారెడ్డితాలూకాలో జమాబందీ

కామారెడ్డితాలూకాలో ౧౩౫౦ జమాబందీ పరుసనల్ మదదుగారు గారు చేసినారు ఈజమాబందీపద్ధతివలన చిక్కులుగలిగి రైతులకుకష్టములుగలుగుచున్నవి. బాగాయతు చేదుబావులీలకు సర్కారువారు పదిఆణాలు ఎనిమిది పాయిలప్రకారం మాఫీయిచ్చిరి. ౧౩౪౭ మరియు ౧౩౪౮లో డివిజన్ అధికారులు ప్రభుత్వమువారు . ఆజ్ఞయిచ్చినగస్తీనిబట్టి రైతులకుమాఫీయిచ్చి క్షేమముగాసేతుంచినారు, ఈసంవత్సరము పరుసనల్ మదదుగారు నిజామాబాదునుండివచ్చి జమాబందీ చేసి మాఫీయిచ్చిన రెండుసంవత్సరములది యీసంవత్సరమది ఈజమాబందిలో మాఫీయివ్వక ఈమూడుసంవత్సరములరకం ఖాయంచేసినారు. సర్కారువారు బాగాయితి చేదుబావులీలకు మాఫీయిచ్చినరకాలు జమాబందిలో ఖాయంచేసినారని తెలియగానే మేముఅందరము విజ్ఞప్తులు పెట్టుకొంటిమికాని వాటినితీసికొనక వాపసుచేసిరి. ఏమిన్ని విచారించక పోయిరి. కనుక ప్రభుత్వమువారు యిట్టిబీదరైతులపై కరుణగలిగి మాఫీ అను ఖాయపరుచగలరని ప్రార్థించుచున్నాము.

ఇట్లు విధేయులు

రైతులు

(ఇందుఇద్దరి సంతకాలు ౪ వ్రేలిముద్రలు కలవు. గో.ప)

అగ్ని దాహం

హుజూరాబాదు తా॥ రావికల్లుఅను గ్రామంలో ౧౧-౯-౫౦ఫసాదు అయిలేని చినరామయ్య అనువాని గడ్డియిల్లు మొందుగా అంటుకొనినది. దానిచుట్టునుగల మరికొన్ని గుడిసెలుకూడ అహుతియయినవి. ఆసమయంలో అగ్నికివాయుసహాయంతూడాకలగటంచేత ప్రక్కనయున్న పెద్దభవంతి అయిలేని రామయ్యఅనువానిదికూడ అంటుకొని భస్మావశేషమయినది. దాదాపుల ఆసామికి ౨౦౦౦రూ॥ నష్టముండునని ఊహింపబడుచున్నది.

టప్పాశాఖవారి కొక విజ్ఞప్తి

జటప్రోలు.

మాగ్రామం జటప్రోలు సంస్థానం యొక్క పూర్వపురాజధాని. ౧౩౫౦ఫసలీ జనాభా లెక్కలప్రకారం మాగ్రామం గృహసంఖ్య ౭౫౩, జనసంఖ్య౧౦౧౧. ౧౩౪౯ ఫసలి ఖుర్దాదు నెలలో (అనగా నేటికి ౧సంవత్సరం రెండు మాసముల౧దినములైనవి) ఎంతయోశ్రమపైన మాగ్రామంలో సర్కారునుంచి టప్పాఖానాఒకటిఏర్పరచినారు. దానినిమిత్తమై మేము గ్రామజనులము చందాలప్రోగుచేసి ౧౦౦ రూపాయిల ధరావతునుకట్టినాము. అప్పటినుండియు మాటప్పాఖానాలో ఏలాటిషికాయతులు లేకుండా పనులు జరుగుచున్నవి.

మాకువచ్చుజాబులు వార్తాపత్రికలు, పార్సిళ్లుమొదలగునవి వనపర్తిరోడ్ స్టేషన్ మార్గముగా వచ్చును. కానిఅక్కడిటప్పా మున్షీ అశ్రద్ధవలనో యేమో మాజాబులుమాకు సక్రమముగా రావడములేదు, జటప్రోలుజాబులు కొల్లాపురం పోవుచుండును. కొల్లాపురంజాబులు జటప్రోలుకు చేరుచుండును. కొన్నిసమయములందు మాజాబులు, పత్రికలు కొల్లాపురంపోయితిరిగి మాటప్పాఖానాద్వారామాకు చేరుచుండును. తదితరసమయములందు కొల్లాపురంటప్పా మున్షీగారుకూడా మాజాబులను కొల్లాపురంలో నేపంచిపెట్టి తమబుద్ధికుశలతను జెలిబుచ్చుదురు. దీనివల్ల మాకు మాగ్రామంలో టప్పాఖానాయుండియు, దానివల్ల లాభము పొందలేక అపారనష్టములకు నాలగుచున్నాము,

మాగ్రామంలోనిపత్రికలు, అర్ధవారపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలు, అనేకములు త్రిభాషలయందున్నవి(అనగా తెలుగు,యింగ్లీషు,ఉర్దు) తెప్పించుచుండువారేయు లున్నారు. మేము ఎంతటి ఉత్సాహముతో టప్పాఖానాస్థాపించుకొంటిమో, అంతకురెండంతలు నిరుత్సాహంజెందవలసి వచ్చినది. దీనికిమూలపురుషులు వనపర్తి రోడ్ స్టేషను మరియు కొల్లాపురంటప్పామున్షీలేయని రూఢిగాచెప్పగలము. ఈమున్షీలపొరపాట్లకు కారణము వారలుమైమూడు దేశభాషలయందు పరిచయముకలుగజేసుకొనకపోవుటేయని నా నమ్మకము. దీనివిషయమై మేము మహబూబునగరం టప్పా నాజరుసా॥ వారివద్ద ౧,౫మాసములక్రిందట చాలాకార్యాయి జరిపియుంటిమి. దానినిమిత్తమై వారువేమిచర్యతీసుకున్నారో తెలియదు- కాని వారిచర్యాఫలితమునకు ఏమి లాభము లేకపోయినది.

టప్పాశాఖవారితో మనవిచేయున దేమనగా ఇకముందునుంచియైనను మాజాబులు సక్రమముగాచేరు ఏర్పాటుచేసి, మమ్ములను కృతార్థులను చేయగలరు. ఇదిబాగుపడుటకు ఒకటేమార్గము నాదృష్టియందు గోచరించుచున్నది. అదియేమన, వనపర్తిరోడ్ స్టేషన్ మరియుకొల్లాపురం టప్పా మున్షీలనిమార్చి, త్రిభాషలయందు పరిచయము కలవారలను (అనగా తెలుగు,ఇంగ్లీషు, ఉర్దు) ఆ ప్రాంతములలో నియమించినచో బాగుండును- లేనియెడల మాకెప్పటికిఇదేషికాయతులుండును. ఇప్పటిమున్షీలకు పైఅధికారులనుండి ఎన్నిహిదాయతులనిచ్చినను ప్రయోజనములేదు. కావున టప్పాశాఖ అధికారులు మా మొరలాలకించి నేనుసూచించిన రీతియైనను, లేక మరోవిధమైనను సౌకర్యములుకుదిరించి మా కష్టములను దూరముజేయగలరని నాకోరిక –

ఇట్లు

వి. రామకృష్ణారావు,

జటప్రోలు నివాసి.

గోలకొండపత్రిక

వృషనామసం॥ర జ్యేష్ఠ బ॥ ౧౪

సోమవారము

తెలంగాణా మహాసభ

ఎనిమిదవ ఆంధ్రమహాసభ అనగా ప్రాంతీయ తెలంగాణామహాసభా విశేషాలను పాఠకులు గమనించియున్నారు. అధ్యక్షులగు శ్రీయుత రావి నారాయణరెడ్డిగారు ఉత్తమస్వభావులు దేశసేవానన్నులు. త్యాగశీలురు. గొప్ప విద్యావంతులు. వీరి అధ్వర్యములో ఈ సంవత్సరము తెలంగాణావారు మంచి అభివృద్ధిని పొందగలరని తలచుచున్నాము.

శ్రీ నారాయణరెడ్డి గారి అధ్యక్షోపన్యాసము అన్ని అధ్యక్షోపన్యాసాలపైకి విపులమైనట్టిది. వీరు కేవలము హైదరాబాదుసమస్యలనేకాక దేశీయసంస్థానములయొక్కయు ప్రపంచముయొక్కయు విశాలసమస్యలను గూడా చర్చించియున్నారు. మనలోనిలోపములను అధ్యక్షులు దాచకుండా ప్రకటించినారు. జిల్లాసంఘప్రచారకులు చైతన్యరహితులు అని అన్నారు. అది ప్రచారకుల లోపముకాదు. మంచివారిని నియమించి అట్టివారికి ఆరుదినాలశిక్షణకు బదులుగా మూడు మాసాలశిక్షణ యిచ్చియుండిన ఈలోపము తీరిపోవుచుండెను. జిల్లాసంఘాలవారు మెరపుతో అధ్యక్షులవారికి సహకార మొసరింప నిరాకరించిరి" అనిఅన్నారు. జిల్లాసంఘాలలో తీరపు లేనివారిని ఎన్నుకొనవలెను. ఇవి యేకాక ఇంకను ఎన్నిరొలోపములున్నవి. అనిఅన్నారు రెడ్డిగారు. ఇవన్నియు మనము తప్పకుండా సవరించుకొనగలము. లోపములులేని యుద్యమమే ప్రపంచమందు లేదు.

దేశీయ సంస్థానముల సమస్యను అధ్యక్షులవారు బాగా చర్చించియున్నారు. తర్వాత హైదరాబాదు సమస్యలను చర్చించినారు. "ప్రభుత్వమువారిచే నిరుద్యోగమును దూరముచేయుటకై ఏమాత్రము ప్రయత్నము కావింపబడలేదు." అని సెలవిచ్చినారు. ఇందు మాకభిప్రాయభేదమున్నది. ప్రభుత్వమువారు తగుమాత్రముగా ప్రయత్నము చేయుచునేయున్నారు. వృత్తివిద్య కేర్పాట్లుచేసినారు. పరిశ్రమల నేర్పించుచున్నారు. ఆర్ట్సు స్కూలునేర్పాటు చేసినారు. పరిశ్రమలకుద్రవ్యసహాయముచేయుచున్నారు. సాంకేతికవిద్యకు ప్రాధాన్యత నిచ్చుచున్నారు. నిరుద్యోగ విద్యావంతులకు భూములనిచ్చి వ్యవసాయమందునువారు పనికివచ్చువారుగానుండునట్లు ఏర్పాటు చేయుదలచినారు. గ్రామపునర్నిర్మాణమును బాగుగా సాగించుచున్నారు. ప్రజలుచేయు విమర్శలను ప్రభుత్వమువారు సానుభూతితో గమనించుచు వీలైనంతవరకు నవ్యమైన సూచనల నవలంబించుచున్నారు. ప్రభుత్వోద్యోగుల జీతాలు ఎక్కువగా ఉన్నవని అధ్యక్షులన్నారు. గజెటెడ్ అధికారుల హద్దువరకే యీమాట వర్తించునని వారిఅభిప్రాయము కాబోలు. అట్లైతే మేముఇదివరకే అనగా కొన్ని సంవత్సరములకు పూర్వమునుండియే యీమాటను చెప్పుచు వచ్చినందున మరల చెప్పవలసిన అవసరములేదు.

అధ్యక్షులవారు రైతుసమస్యలను గురించి పౌరస్వత్వముల గురించి, జాగీరుప్రజల యిబ్బందులగురించి బాగాచర్చించియున్నారు. అదిచాలా అవసరమే. ఈమూడు సమస్యలే మనకు అన్నింటికన్నను చాలా ప్రధానమైనట్టివి.

అన్నియునసరే కాని ఒక్కవిషయములో మాత్రము మేముసంపూర్ణముగా భిన్నాభిప్రాయులమగుటచేతను మన నాయకుల భావములతో విభిన్నులము కావలసి వచ్చుటచేతను మాకు చాలా విచారము కలుగుచున్నది. అదిమూలతత్త్వము. మన తెలంగాణా నాయకుల దృష్టిలో ఏదిముఖ్యమని భావింపబడుచున్నదో అదే ఆంధ్రమాతృలమగు మాదృష్టిలో సరియైనదికాదను భావనయేర్పడినది. కావున మేము చేయబోవు విమర్శను మానాయకులు కోపముతోను నిరసనతోను చూడక, మరొకమారు పునర్విమర్శ చేయుదురని వారితో (Review Petition) మొర పెట్టుకొనుచున్నాము. అదేమనగా——

ఇదివరలో ఆంధ్రపద నిర్వచన మిట్లుండినది. "నిజాంరాష్ట్రమున స్థిరనివాసులై ఆంధ్రము మాతృభాషగా కలవారును నిజాంరాష్ట్రాంధ్ర దేశమున స్థిరనివాసము కలిగి ఆంధ్రులమని చెప్పుకొనువారును, ఈ నియమావళియందు ఆంధ్రులుగా నెంచబడుదురు." ఈ సంవత్సరము చిట్యాలలో "నిజాం రా[illegible]ప్రాంతమున స్థిరనివాసులైన వా[illegible] ఈ నియమావళియందు ఆంధ్రులుగా [illegible]ంచబడుదురు." అనుమార్పుచేయబడినది. ఈమార్పు నిజామాబాదు మహాసభలో ప్రతిపాదితమైనది. అదిప్పుడు స్థిరమైనది. దానిని మహాసభలో అధికసంఖ్యాక ప్రతినిధులొప్పుకొన్నారు నిజమే. కానియీమార్పుమంచిదికాదని మాఅభిప్రాయము. ఆంధ్రఅనుపదము అదిపుట్టిననాటినుండి నేటివరకు ఒక భాష అనునర్థమే యిచ్చుచూవచ్చినది. ఆంధ్రఅనుపదము కులమును తెలుపదు. వర్ణమునకువర్తించదు. మతమునకు సంబంధించదు. ఆంధ్రులు అంటే తెనుగు మాట్లాడువారు. అట్టి ఆంధ్రపదమునకు మనము కొత్త అర్థము నిచ్చుట కేమాత్రమును అధికారములేనివారము. 3 కోట్ల ఆంధ్రులను చిలుకూరులోని ౩౦౦ తెలంగాణా ప్రతినిధులు శాసించనేరరు. తుదకు ౭౦ లక్షల హైదరాబాదు రాష్ట్రాంధ్రులపై అధికార మీవిధముగా జేయజాలరు. ఈకొ[illegible]రుక్తికే నిర్వచన ప్రకారము [illegible] వెలుపలనుండు బీదరు గుల్బర్గా [illegible]చూరు, నాందేడు సరిహద్దు[illegible]లోని ఆంధ్రులును, మరాట్వాడాలో ఇతరజిల్లాలలోని ఆంధ్రులును ఆంధ్రులుకారన్నమాటే. మరి వారేమాదురు. ఏప్రాంతములో ఉంటే ఆప్రాంతీయ పదవాచ్యులగుదు రేమో!

అయితే తెలంగాణాలోని మునల్మాన, క్రైస్తవ, సిక్కు, కర్ణాట, మహారాష్ట్ర హిందీ భాషా మతవర్గాలవారు ఆంధ్రులగు చున్నారు కదాయని యందురేమో? ఆవర్గాలవారి నడిగిచూడుడు ఏమంటారో? ఏ తెలంగాణా కర్ణాటకుడైనా నేను ఆంధ్రుడను అని చెప్పుకొనునా? ఏ తెలంగాణా ప్రసాదు అయినా నేను ఆంధ్రుడను అనిగర్వించునా? మునల్మానులలో పింజారివారిమాట యేమో కాని తక్కినవారు తిర్మిజీగారి వంటి తెనుగురాని వారొకరిద్దరు తప్పితే తక్కిన మునల్మానులు తామాంధ్రులమని చెప్పుకొందురా? వారీవిధంగ చెప్పుకోకుంటే వారాంధ్రులు కారని అంటారా? అనలేరు. ఇప్పటి నిర్వచనంలో ఆమాటకూడాలేదు. "మామహాసభలో భాషకు స్థానములేదు. మాదిఆర్థికరాజకీయసభగా మారిపోయినది. మాతత్త్వాలుమారినవి"అనిఅంటూరా? సరే. బాగున్నది. అప్పుడు మన మహాసభను తెలంగాణా మహాసభ అనిపేరుపెట్టితే యేమాయె? దానికిని పట్టింపేనా? మనది ప్రాంతీయ మహాసభగా మారినదని సప్తమాంధ్ర మహాసభాధ్యక్షులుంగారు మొన్ననే సెలవిచ్చినారుకదా. ఇరువైయేండ్లనుండి ఏర్పడిన భావాన్ని ఆశయాన్ని మార్చినప్పుడు [illegible]తదను గుణ్యంగా పేరును మార్[illegible]టే ౨౦ ఏండ్లనుండివచ్చిన పేరును మార్చుమంటారు చూడండయ్యా అని మొరపెట్టుకొనుటలోని సరసతయెట్టిది?

మనము సంకుచిత దృష్టిగలవారము కామని యీనూతననిర్వచనముచే నిరూపించుకొను చున్నామని యనుకొనువారు కొందరున్నారు. వారొకమారు ప్రపంచ చరిత్రపై దృష్టిసారించవలెను. ఇంగ్లీషు మాతృభాషగాకలవారు ఏదేశములోనున్నను వారి మతమేదియైనను వారు ఇంగ్లీషువారే. అమెరికావారు ఇంగ్లీషువారితో ఈ యుద్ధములో అత్యంత సానుభూతి చూపుచున్నారంటే దానికి ఇంగ్లీషుభాషయే ముఖ్యకారణము. ఇంగ్లాండులో ఇండియా ఆఫీసు ప్రక్కననే ఒక భవనముకట్టినారు. దానిని "ఇంగ్లీషు మాట్లాడుజాతులకు" To the English speaking races అంకిత మిచ్చినారు వారెందుల కావిధముగాచేసిరి? ఐర్ దేశములో ౭౦౦ ఏండ్లవరకు ఇంగ్లీషును మోపియుండిరి. కాని ఐర్ జనులు మరల తమ భాషనే ప్రచారములోనికి తెచ్చుకొనిరి. జర్మనువారు గతయుద్ధానంతరము భిన్నింపబడిరి. ఈ యుద్ధములోపలను ఈ యుద్ధకాలములోను వారు మరల సార్రేలో, సూడెటానులో, రుమేనియాలో ఆస్ట్రియాలో, పోలెండులో, తమభాషాభాగములను ఒక్కచోటికే చేర్చుకొనుట యెందులకు? భారతీయ మునల్మానులు తమందరికిని ఉర్దూభాష ఏకైక మాతృభాషగా వర్తించవలెనని ఏల ప్రచారము చేయుచున్నారు?

ఇదే ఆంధ్ర మహాసభలో మొదట మొదట తెనుగులో మాట్లాడనేరని ఆంధ్రనాయకులు కొందరు తెనుగును అభ్యసించి విధిగా తెనుగులోనే యెందుకుపన్యాసాలిచ్చుటకు సిద్ధపడిరి? తెనుగులో మనకు ఒకరేడియో కేంద్రము కావలెను. మన బాలికలకు తెనుగులోనే విద్యచెప్పించవలెను. మన బాలురకు మెట్రికు వరకైనా నరే తెనుగులోనే విద్యచెప్పించవలెను. తెలంగాణాలోని కచ్చేరీలలో బ్రిటిషిండియాలోవలె ప్రాంతీయ భాష వర్తింపవలెను. అనుతీర్మానాలను మన నాయకులు చిలుకూరుసభలో కూడా ఎందుకుచేసిరి?

మననాయకులు ఈ విషయములో పునరాలోచన చేయుట శ్రేయస్కరము. ఆంధ్రులలో ఈ నిర్వచనము భిన్నత్వానికి ముఖ్యకారణమగు చున్నది. జనబాహుళ్యము యొక్కయు విద్యావంతులగు యువకుల యొక్కయు హృదయమును మననాయకులు సరిగా కనిపెట్టుదురుగాక.

సహకారశాఖా నివేదిక

౧౩౪౯ ఫసలీకి,

గతసంవత్సరం హైదరాబాదుప్రభుత్వ సహకారసంఘముయొక్క నివేదికప్రకటించబడినది. సంఘమునుండి అప్పులుతీసుకొన్న రైతులు ధాన్యంధరలుపెరిగినందున గతసంవత్సరం అప్పులెక్కువగా చెల్లించగలిగిరి. నివేదికాకాలంలోసాతసంఘాలు ౧౫౯యొత్తివేయబడినవి: ౩౩౬ క్రొత్తవియేర్పాటయినవి. మొత్తంమీదకేవలా సంఘాలున్నవి. అంతకుముందు ౩౬౩౪ యుండెను. సభ్యులసంఖ్య పూర్వము ౧౩౪౫౪ యుండెను: ఇపుడు ౧౫౪౫౨౧ అయినది. మూలధనం౨కోట్ల౫౪లక్ష౭౩వేల ౩౧౧౪౦ దెనుఇపుడు౨౩౩లక్ష౯౩౫ ఉన్నది. ఈసనిలో డొమినియను బెంకుబాగాపనిచేసినది. గ్రామసంఘాలు ౨౯౯౪నుండి ౩౧౩౭ వరకుపెరిగినవి. సభ్యులసంఖ్య ౭౮౩౫౯నుండి ౩౦౫౧౪వరకు పెరిగినది. గ్రామబెంకులధనము౯౫ లక్షలచిల్లరఉన్నది. ధాన్యపుబెంకులు ౩౫నుండి ౯౦వరకుపెరిగినవి, వ్యవసాయేతర సంఘాలలోని సభ్యులసంఖ్య బాగాపెరిగినది. ఇప్పుడు౭౧సంఘములున్నవి, అమ్మకపుసంఘాలు, భీమాసంఘాలు కూడాబాగాపని చేసియుండెను,

బన్సీలాలు వ్యాసుగారి విచారణ

అనంతగిరి గురుకులములో పనిచేయుచున్న బన్సీలాలువ్యాసు గారిపై హిందూముసల్మానులలో ద్వేషమ్యాలు కలిగించేఉపన్యాసాలిచ్చినట్లు అభియోగం తేబడెను. హైదరాబాదునగర హింసోద్భవ (ఫౌజ్దారి) న్యాయస్థానములో విచారణ జరుగుచున్నది.

౩౦ ఇస్ఫందారు నాడు బన్సీలాల్ గారు విజయానదాసుమఠములో సెలవులేకుండా హాకీకత్ రాయ్ స్మారకదినమునుగురించిన సభచేసినారు, అతడుయుక్తిణీ దీపంద్వారా కొన్ని పటాలను చూపుచు ఉపన్యసించినారు. నిందితుడు న్యాయస్థానంలోయిట్లు చెప్పుకొనెను. నేనుచేసినసభ ఆర్యసమాజసభకాదు. అదివసంతపంచమి సందర్భమునచేయబడినమతసభ హాకీకత్ రాయిమహావాక్ష చక్రవర్తి కాలములోనివాడు. అతనివిషయంలో చక్రవర్తి న్యాయంచేసి యుండెనుఅనిచెప్పినాను. కావునమతద్వేషము కలిగించుట నాఉద్దేశముగాదు.

భాష్యకారవినాయక రావుగారు నిందితునిపక్షమునవాదించెను, ఇంకనువిచారణ జరుగుచున్నది,

ఒకసున్న ఎక్కువ

ప్రభుత్వ ప్రకటనశాఖవారిట్లు తెలుపుచున్నారు.

ఆయుర్వేద వైద్యాభివృద్ధికిగాను ప్రభుత్వమువారు ప్రారంభములో ౪౩౦౦౦ రూ॥ వ్యయముచేయుదురు అని ప్రకటింపబడియుండెను. అందు పొరుపాటుగా ఒకసున్న ఎక్కువగావ్రాయబడినది. యథార్థముగా ౪౩౦౦ రూ॥ వ్యయముచేయుదురుఅని యుండవలసియుండెను. అందుచేత ఇప్పుడు ఈసవరణచేయబడుచున్నది.

బొంబాయి భీభత్సం

జానుగుడ్డు తేదిఖాడు బొంబాయిలో మళ్లీ మతకలహాలకుసంబంధించిన అల్లరులుచెలరేగినవి. నాడుమధ్యాహ్నం కత్తిదెబ్బలతో ౨౮మనిపోయినారు. మరొకనికి ప్రమాదకరముయిన గాయాలు తగిలినవి. చాలామందిని పోలీసువారు అరెస్టుచేసినారు. మొత్తంయింతవరకు ఈబొంబాయి సంఘర్షణలలో ౪౭గురుచనిపోయినారనియు, ౨౨౬ మంది గాయపడిరనియు తెలియుచున్నది.

హైదరాబాదు బజారు దరలు

తేది ౩౦-౬-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ శేర్లకొలతము ధరలన్నీ హాలీకే.

బియ్యము	పల్లా ౧కి ధర రూ	అ	పై	
కిచిడిసాంబర్లు	౨౦ నుండి ౨౧			
సంబర్లు	౨౨	౦	౦	
ఢిల్లీబోగాలు	౨౨	౦	౦	
రాంసాగరు	౧౯	౬	౦	
సానక్రాం	౧౭	౪	౦	
"	౨౧	౦	౦	కొత్తవి
ఆర్కాటి	౧౬	౦	౦	కొత్తవి
"	౨౧	౦	౦	పాతవి
కోవామణి	౧౩	౬	౦	పాతవి
బుడుములు	౧౫	౦	౦	
జీరావరి	౧౫	౦	౦	

గోధుమలు				
సర్బతి	౧౭ నుండి ౨౦ వరకు			
బన్సీ	౧౯	౬	౦	
ఖప్లీ	౧౮	౬	౦	
పోటియా	౧౫	౦	౦	
ఎర్రగోధుమలు	౧౪	౬	౦	

జొన్నలు			
తెల్ల జొన్నలు	౧౦	౦	౦
పచ్చజొన్నలు	౯	౬	౦
మడిక జొన్నలు	౮	౧౨	౦
సెనగలు	౧౫	౪	౦
కందులు	౬	౬	౦
మినుములు	౧౦	౮	౦
అంకలు	౧౨	౬	౦
సజ్జలు	౮	౬	౦

పప్పులు				
పెసర పప్పు		౨౯	౦	౦
కంది "		౧౫	౬	౦
శిరిసెనగ "	౧౯,	౨౦	౦	౦
అంక "		౧౫	౦	౦
మినప "		౧౩	౬	౦
పెసర "		౧౭	౬	౦
బెల్లము		౧౧	౦	౦
ఉప్పు		౧౨	౧౩	౦
పుల్లగడ్డ		౧౦	౪	౦
తెల్లదరుగు	౧౨ నుండి ౨౦ వరకు			
చక్కెర మణుగు [౪౦ శేర్లు]				
జావా "	"	౧౪	౦	౦
బొంబాయి "	"	౧౩	౧౪	౦
మద్రాసు "	"	౧౩	౧౫	౦
నిజామాబాదు "	"	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర "	పల్లా౧౩,	౧౨	౬	౦
దర్గచక్కెర "	౪౦ శే.	౧౮	౧౨	౦
ఎల్లిగడ్డ మణుగు	౧౨ శే.	౧౩	౧౨	౦
అల్లం "	"	౪	౦	౦
మణుగు ౧౨ శే.				
కొబ్బెరనూనె	"	౪	౬	౦
కుసుమనూనె	"	౩	౪	౦
నువ్వులనూనె	"	౩	౧౨	౦
వేరుసెనగనూనె	"	౨	౬	౦
కిరోసిన్ (గ్యాస్) " డబ్బా ౧కి				

నెయ్యి మణుగు ౪౦ శేర్లు				
బిదరు నెయ్యి	"	౪౨	౦	౦
తెలంగాణా	"	౩౯	౦	౦
వనస్పతి డబ్బా ౧కి		౧౧	౨	౦
బంగారు తులా ౧కి		౫౦	[illegible]	౦
వెండి ౧౦౦ తు		౬౨	౨	౦
" తు ౧కి		౦	౧౧	[illegible]
సవరన్ ౧కి కల్దారు రూ-		౨౬	౬	౦

మారకం			
హాలీకి కల్దార్లు	౧౮	౮	౦
కల్దారుకు హాలీలు	౧౮	౫	౦
ఆముదాలు బస్తా	౧౧	౪	౦
వేరుసెనగ "	౬	౪	౦
బుడ్డలు పల్లా ౧కి	౬	౪	౦
పప్పు "	౧౨	౦	

గమనిక:- ధరలు వీలైనంతవరకు [illegible]న్నివిధ[illegible] చెందును. అయినను [illegible]హారులకును, దానికి పత్రికవారు [illegible]ఏర్పాట్లు [illegible]చండి.

B. A.B.L.

రామచంద్రరావుగారి తర్కం

శ్రీయుత మందుముల రామచంద్రరావుగారు బ్రిటీషిండియా ఆంధ్రస్వర్గీయ మహాపురుషుల విస్మరించువిషయములో తామవలంబించిన పంథను సమర్థించుకొనజూచినారు- కానివారి వాదం అసమంజసమైనదనుకొందమనకపోయిన్నది-పూర్వంలో ఆంధ్రమహాసభ "సాంఘిక, నైతిక, విద్యావిషయాదిరాజకీయేతరసమస్యలకే తనహద్దులు నిర్ణయించుకొనియుండెడిది"అట. ఇప్పుడది "రాజకీయ ఆర్థిక ప్రాంతీయమహాసభగా పరివర్తనమువొందినది"అట. రాజకీయమంటేయేమి? అందుసాంఘిక నైతికవిద్యాఇత్యాదులు" చేరవే చేరవా? సాంఘికాభివృద్ధిలేనిది రాజకీయాభివృద్ధి యెట్లుకలుగును? అదిసంభవమా? మరిదీనివాదఘోర తీరుచూడగా భాషాసంబంధములో కృషిచేసినవారికి ఆంధ్రమహాసభసానుభూతిని ఇకప్రకటింపదన్నమాట. భాషనీరికిముఖ్యముకాదు. అయితే ఆంధ్రఅనుపదానికర్థమేమి? దానికి"రాజకీయఆర్థికప్రాంతీయహద్దు"గల అర్థమున్నదా? ఆంధ్రఅనుపదముభాషకే సంబంధించినది. మరిదీనికిసంబంధించినదికాదని తెలియగలా? ప్రాంతీయతక్షేప్రాధాన్యముండిన తెలంగాణా మహాసభఅనిపేరుపెట్టుకొనవలెను. కాని వారికిఆంధ్రఅనుపదాన్ని వాడుకొనుటకు హక్కుండదేరదు.

ఇదివరలో "హిందూఆంధ్రుల"కే ఈసభఏర్పడియుండెనట. ఇప్పుడో ముసల్మాను ఆంధ్రులకును క్రైస్తవాంధ్రులకును, సిక్కుఆంధ్రులకును కర్ణాటఆంధ్రులకును, మరాటీఆంధ్రులకును, అరవాంధ్రులకును, హిందీఆంధ్రులకును, ఈమహాసభ సంబంధించినదనవలెనుకదా! ఇంతటి హృదయ వైశాల్యము, భావవిస్తృతి, కలమనవారిని ప్రశంసింపవలసినదే. కేవలభాషాసమస్యకుఇక ఆంధ్రమహాసభలో అవకాశములేదు. ఆర్థికరాజకీయములకేఅవకాశమున్నది. అందుచేత రాజకీయరంగమందు పనిచేయుచుండిన డాక్టరు పట్టాభిని రామచంద్రరావుగారు అధ్యక్షులుగానున్నకాలములో డాక్టరుగారిషష్టిపూర్తి సమయంలో అభినందనపాలుపంపిన దినముజ్ఞాపకముచేయబడినది. అటులైతే ఒకచిన్న సందేహము నన్ను బాధించుచున్నది, రాజకీయరంగములో ముఖ్యులై ఒకకాలములో కాంగ్రెసు అధ్యక్షులైయుండిన యస్.శ్రీనివాసఅయ్యంగారుగారు ఆంధ్రమహాసభకుముందుగానే చనిపోయిరి. వారిస్మృతిని మహాసభవారుచేయలేదు. అయితే వారుమితవాదనియందురా? మనకుభాషాప్రాముఖ్యముఇకలేదు. రాజకీయప్రాముఖ్యతయేయున్నది. కావున ఈవాదానికితావులేదు. మరొకమాట నీడుగు రామమూర్తిగారు జయంతి రామయ్యపంతులుగారు రాజకీయరంగమందు పనిచేసినవారుకారు. కాని త్యాపతి సుబ్బారావుగారు రాజకీయ రంగమందే యావజ్జీవితముగడిపిరి. వారుకాంగ్రెసులో అధికారవర్గములో కొంతకాలముపనిచేసిరి. వారినెందుకుస్మరించుటకు నిరాకరించిరి. వారు మితవాదులయందురా? అట్లన్న కాంగ్రెసులో బహుకాలముండినవారుకదా! అయినను తర్వాత మితవాదులైనవారికి స్మారకము లేదని రావుగారందురా? అటులైతే రాజకీయమంటేఅతివాదమనిఅర్థముచెప్ప సాహసింతురా? ఇంకొకసందేహము. రాజకీయరంగమందు పనిచేసినవారినే మేముస్మరించుతామంటే ఈసంవత్సరము స్మరించినవారిపట్టీలో మహారాజా కిషన్ప్రసాదుగారుచేరినారు. వారు శ్రీనివాసఅయ్యంగారువలె ఆవాంధ్రులు. అధికారులు. రాష్ట్రములో గతసంవత్సరము ఇంకాచాలామంది గొప్పఅధికారులు, (ఆంధ్ర అవాంధ్రులు) చనిపోయిరి. వారినేలస్మరించలేదు. పైపట్టీలో రాజా పురందర దేవరావుగారుచేరినారు. వారు ౧౨ ఏండ్లబాలురు వారు రాజకీయవేత్తలా? పైపట్టీలో మంగు శేషగిరిరావు, రఘునాథరావుగారలు చేరినారు. వారురాజకీయవేత్తలేనా? ఒకవిధముగా అట్టివారేయనుకొందముగాక, ఈయిరువురకున్నంత మాత్రపు తెలివితేటలు, ప్రఖ్యాతి, సమర్థతకూడా న్యాపతి సుబ్బారావుగారికి లేకపోయెనా? ఇంకాచూడండి స్మారకపట్టీలో రా. బ. ముస్త్యాల వెంకటకృష్ణయ్యగారినిచేర్చినారు. వారునూ రాజకీయవేత్తలేనా? బహుశా కోటీశ్వరులగుటచే ఆర్థికవేత్తలేమో! బహుశా రావుబహద్దరు బిరుదముండుటచేత రాజకీయవేత్తలేమో! అటులైతే నిజాంరాష్ట్రములోను బ్రిటీషిండియాలోను నవాబు. జంగు, రాజా, బహద్దరు, మున్నగుబిరుదావళీవిరాజమానులెందరో గతసంవత్సరము చిల్కూరుసభకు లోగటివరకు చనిపోయిరి. వారిపేరులెత్తుకోలేదు, కోటీశ్వరులెందరోచనిపోయిరి. అర్థశాస్త్రవేత్తలగు ప్రొఫెసర్లెందరో చనిపోయియుంటారు. వారి పేరులెత్తుకొనకపోయిరి- ఇంకాచూడండి. నాంపల్లి గోరేటి కరవర్మగారీ పట్టీలో ఎక్కినారు. వారు ఆర్థికవేత్తలా? రాజకీయనాయకులా? భాషావేత్తలా? ఏవర్గములోవారు చేరుతారు. ఏవర్గములోను వారు చేరరు. "కాళ్ళూరి వెంకట్రావుగారు మధిర"అనువారింకొకరీ స్మారకపట్టీలో చేరినారు. "మధిర" అనుపదముచేర్చకపోతే వారేప్రాంతమువారోమనకు తెలియదని ఊహించిరేమో మన నాయకులుచేర్చియుంటారు. కాళ్లూరివారే రాజకీయవేత్తలోమాకు తెలియదు? తుదివారు. "కే సుశీలమ్మగారు జొమ్మెపల్లి"అనువారు, వారును రాజకీయఆర్థికవేత్తలుకారు. కానివారుపేరుకలిగినట్టి మంచిస్త్రీలు, స్త్రీమాత్రమగుటచేతనే వారిపేరునుచేర్చినామనగలుగుదురా రావుగారు? ఈవిధము గామనస్మారకపట్టికను విమర్శించిచూచితే రావుగారిసిద్ధాంతంప్రకారమందు రాజకీయఆర్థికములలోపనిచేసి చనిపోయినవారిపేరొక్కటీకూడా కనబడదు!

ఇట్టితర్కముతో పోల్కంపల్లి వెంకటరామారావుగారుకూడా ఏకీభవించినారట! మననాయకప్రముఖులగు వీరివాదమేమో తెలియలేదు అదితెలిసిన మరెంతవినోదముగా నుండునో?

ఆంధ్రమహాసభకు భాషతోసంబంధము లేదని సమీకరించిరా? యెలా చిలుకూరులో "తెలంగాణా గ్రామాలలో విజ్ఞానవ్యాప్తికిగాను ఆంధ్రభాషలో రేడియోద్వారాప్రచారముచేయవలెను" తీర్మానమంతముఖ్యమా? మల్కాపురములో ఘాటుగాచెలరేగిన రాజ్యాంగసంస్కరణ నిరాకరణతీర్మాన మీసంవత్సరమేలకాలేదు! ఒకసంవత్సరము చేస్తేచాలుననుకొన్నారా? అట్లయితేపేటీ ఒకతీర్మానాన్ని ఉమారులు చేసినదిచూపింపవచ్చునా? మరిబాధ్యతాయుత ప్రభుత్వము స్టేటుకాంగ్రెసునకుదానిఅపరస్వరూపమగు నేషనల్ కాన్ఫరెన్సుకు ప్రధానాశదా, దానితోసారూప్య సాయుజ్యము అందగోరిన ఆంధ్రమహాసభలో దానిజాడయేరా నారాయణరెడ్డిగారి అధ్యక్షతలోఏలలేకపోయెను? అవిరాజకీయ ఆర్థికాలుకావా?

విషయనిర్ణయసభలో నేనుపొరపాటు పడియుండవచ్చునుకాని ఉంమందిలోబహుళసంఖ్యులవాదముసెట్లు సమర్థించిరి, నేనొక్కడనే నాయీపనిచేసినది: మరిముగురునాయకులు కూడాయిందుభాగస్థులుగానున్నానను మాఅనురావుగారివాదంలోపసలేదు. విషయనిర్ణయసభలోతమ ప్రభావమెక్కువగా నున్నదనిమాత్రమే చెప్పితేఅదేదీనికి ప్రత్యుత్తరముగానుండును. ఆవిషయనిర్ణయసభలో యీగూఢతర్కాన్నెందరర్థముచేసుకొన్నారు? ఎందరుతటస్థులుగానుండిరి? అర్థంచేసుకోనివారెందరు? తమప్రభావ బద్ధులైనవారెందరు? నలుగురునాయకులు వాదించుటేమి? బహుళసంఖ్యాకులొప్పుకొనక పోవుటేమి? రావుగారికివ్యతిరేకముగా ఓటిచ్చుటకుతద్విరుద్ధము గావారికిరావుప్రభృతులంతటి నాయకులు విశదీకరించిచెప్పువారందుండినను వారుతటస్థులుగానోనిస్పృహులుగానో యుండియుండవచ్చునను కొందును,

రామచంద్రరావుగారిచ్చిన సమాధానము ఏ మాత్రమును శాసనతర్కసమ్మతముగా నున్నట్లు కానరాదు. లేక ఆర్థిక రాజకీయ పదాలనిర్వచనము వారికి తెలియరాకుండవచ్చును. రావుగారినిసమర్థించినతక్కిన ముగ్గురినాయకుల తర్కాలుబయటబడినతర్వాతనైనా నావంటిసామాన్యులకు బోధకాగలదేమో అనినిరీక్షించుచున్నాను

ఒకహిందూ ఆంధ్రుడు

పాఠశాలల అవసరము

(స్వ-వి)

తూముకుంట, యేములు, శేపల్లి ఈమూడు గ్రామములు గోపాలుపేటసంస్థానములో చేరినవి ఇవిగొప్పగ్రామములు.

యేములలో అందరు రైతులే. కాని విద్యావంతులుతూన్యము- ఇచ్చట ఒకఖాన్గీబడికూడానున్నది- ఉపాధ్యాయులుకూడ యల్లయ్య, మల్లయ్యనేర్చినవారే

ఈరీతిగనే, తూముకుంట, శేపల్లిలో కోమటివారు, సాతెవారు తదితరులురైతులుకలరు- వీరుచాలావరకు చదువుతెలియనిచనటలు, విద్యాసౌకర్యములులేక చాలామందియువకులు, బాలురు, పశువులనుతోలుటకు ఆచారముతైనవ్యవహారములను నలుపుటకు సిద్ధపడుదురేకాని చదువుకొనుటకు తూగువాడొక్కడులేడు

ఈపైగ్రామములలో వందలకువందలుబాలుర పాఠశాలలులేక అవిద్యవల్ల తమజీవితమువ్యర్థంచేసుకొనుచున్నారు-గోపాలు పేటసంస్థానవారు తమసంస్థానపుప్రజలని యభిమానముపూని ఈమూడుగ్రామములలోనైన ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటుచేసిన అవిద్యనశించి విద్యనేర్చి నయువకులు బయలుదేరుదురనుటకు సందియము లేదు. టపాసౌకర్యములుకూడాలేవు- వనపర్తి సంస్థానములో కొద్దుండిఅచ్చటచ్చట విద్యాలయాలుకల్పించి ప్రజలకు సౌకర్యముకూర్చినారు- గ్రామాధికారులు ప్రోద్బలమున, శ్రీమహారాణిగారియనుగ్రహమున పైరేమిగ్రామాదులలో పాఠశాలలు ఏర్పాటు చేయబడునకటకు సందియములేదు- ఈలాటివిద్యాసౌకర్యములు కల్పించిన ఈగ్రామముల పరిసరగ్రామపు ప్రజలు కూడ పాల్గొనిలాభముపొందుదురు-

గోపాలుపేటసంస్థానము

కొక్కుదొంగలు

(స్వ-వి)

గోపాల్‌పేటలో ౧౫ రోజులక్రిందట కొందరుకొక్కుదొంగలు బీడీలకార్యాలయాలలోకొన్నిరూపాయిలు దొంగిలించి, వారు బీడీకట్టలకు అతికించు ముద్రకాగితములనుగలిపి ఒయటపార వేసిరట, అదేరోజురాత్రి వెంకటరామయ్యఅను కోమటిఇంటిలో కొంతసొమ్ము నపహరించిరని యు, దానివిలువ రు ౩౫౦ అగాకాయుండునని పోలీసువారుపంచినామాచేసి ఇంటివారితో పట్టిగైకొనిరట ఈ రెండుసంఘటనలుమొయినురోడ్డులో అమీనకచ్చేరికిసమీపములో ఒకటి, రెండవది చావుడీకిసమీపములోజరిగినవి- ఇప్పటికిజరిగినవాటిని శ్రద్ధచేసి దొంగలపట్టిశిక్షించినముందు దొంగతనములకవకాశములేదు-

నర్సంపేట అమీను మార్పు

౧౨ అమర్దాదు ౧౩౫౦ఫ.

నర్సంపేట పాఖాల తాలూకా ముఖ్యస్థానము ఇచ్చట అడవికాఖవారిరేంజికలదు- దీనిపై అమీనుగానున్నవారు పోలామంచివారు, ప్రస్తుతమువీరినిసుల్తానాబాదులోని కొడంగలుకు మార్చినారని తెలియవచ్చినది-

(గమనిక: ఇందుఅమీనుగారి మంచిగుణగణాలువర్ణించినారు- వారినిమార్చితే ప్రజలకుచెప్పరానిర్వ్యసనమనివర్ణించినారు- ఇట్టివాతలువ్రాయగూడదని ప్రభుత్వమువారిచ్చినఆజ్ఞను ఇటీవల వెల్లడించియుంటిమి-దానిని విలేఖరులు గమనించగలరు-ఇకముందువ్రాయకూడదు- ఇందులోను అట్టివాక్యాలనంతా కట్టివేసినాము-

గో. ప)

మున్నూరుకాపు (బరివెర్ర) సంఘము

(రెడ్డి పోమనింటి నిధుల వేషములుచే)

మున్నూరు పగటికలలను కనుచున్నతెగ కాపడు వారిలో యీనాడు అపహ్యాం పథమవత్సరమే ౧౫లకు క్రొత్త శక్తిని దేవుడు ప్రసాదించినది నొసగుచు మి మున్నూరు చేర్పరచి ఈదినములలో పట్టణస్థలమైనుచున్న కుంటికిరు రాలు మాత్రమే తీసికొని బీదవిద్యార్థులకు తగ్గింపదలచుట గొప్పయౌదార్యము, ఇంతియేగాక ఒకరాత్రిపాఠశాలకుసహా నెలఒక్కంటికి రు ౫ లు సహాయముసలిపిరి. ఇవియన్నియుగాంచ వారిశ్రద్ధ చురుకుదనము తమవిధికృతము నెరవేర్చుకొనుటయందు ఎట్లున్నదో వెల్లడిగాకమానదు. వీరియుందు అనవసరకార్యమునకు ప్రాముఖ్యతనిచ్చి ఇతరపాగడ్తలకాసించువారు అరుదనుటస్పష్టము.

దేశము బాగుపడవలయునన్న ప్రతిజాతి తమంతతాము కొంతకృషిచేసి బుభత్యముబాసిదేశమునకెయ్యది ప్రస్తుతావసరమో పరిశీలించి అభివృద్ధిమార్గము తెలిసికొనవలయును. ఇతరసంఘములపైగాని ప్రభుత్వముపైగాని ఆధారపడి వారుమాకు ఏమియుచేయరనేది మొదర్పలేదనుట పట్టి సోమరిపోతుపని ఇట్టిసమస్థితియందు తమవారెట్టి దురవస్థనొందుచున్నదికొంచక జాతికెట్టిచేటగలిపట్టినను నిర్లక్ష్యభావముతో మందుస్వర్గమున రభాసంభోగము లభించునను దురాశాచింతనులై తాముపనిజేసినకతమకీర్తి ఎల్లెడలవ్యాపించి తమ్ము లోకముపొగడునను పిచ్చిభ్రమతో కొందరుధనవంతులు అనవసరములైనను పుణ్యమని అపరిమితవ్యయము నిష్ప్రయోజనముగా, వెచ్చపెట్టుచు, ఆనందించుచున్నారు. కీర్తికాములై అనవసరములనొనర్చక మున్నూరుకాపుసంఘమువారు తమజాతికై పడినపాటు ఆదర్శముగానుంచుకొని దేశోద్ధారణమునకుఅవసరమగుకార్యములగావించుచుందురని ప్రార్థన.

ఇట్లు
వరదరాజు
ఓరుగల్లు

అకాల మరణము

వనపర్తి ౧౬-౯-౫౦:

గోపాలపేటసంస్థానపు ఆస్పత్రికి నర్సుగావచ్చిన శ్రీమతి. మాలతీబాయిగారు గోపాలపేటలోనే చాలాజబ్బుపడి అచ్చటిఆస్పత్రిఉపచారముపొందు బాగుపడక తుదకురెండుమూడురోజులక్రింద వనపర్తిఆస్పత్రిలోజేరి నేడేకాలధర్మమొందెను. శ్రీపద్మనాభయ్యగారిసహాయమున ఉచితరీతిని అగ్నిసంస్కారములు గావింపబడెను.

(స్వ.వి)

జగన్నాయకస్వామి

శ్రీస్వామివారి దేవాలయము శేపల్లెయను గోపాల్‌పేటసంస్థానపుగ్రామములో ఒకచిన్న గుట్టపైనగలదు. దీనిపూర్వపుచరిత్ర వింతగావున్నది. ఇచ్చటభూమి ఒకరెడ్డిగాడు దున్నుచుండగా ఒకచిన్నగుండు నాగటికివచ్చి తాకుచుండెడినదట. ఈగుండుచే ఆకర్షకుడువిసిగికరణముగారికి చెప్పుకొనెనట. అతనుబ్రాహ్మణుని ప్రశ్నవిచారించ ఈతడుజగన్నాథస్వామియనియు, సమీపములోనున్న చింతచెట్టును కొట్టివేసినదానిలో విగ్రహముదొరకుననియు, దానిని స్థాపించి దేవాలయము కట్టించవలయునని సెలవిచ్చిరట. అరీతిగనే చెట్టునుకొట్ట ఒక బంగారువిగ్రహము దొరికెనట దానిని కరణము తనఇంటిలో పెట్టుకొని ఆగుండును ఆచ్చటనేగుట్టపైన స్థాపించెనట.పూర్వము చిన్నగావున్నగుండు పెరిగి పెద్దదైనదనిచెప్పుదురు. ఇదిఒకనల్లరాయి, ఒకమూరఎత్తుగావుంటుంది. కొన్నిసంవత్సరముల క్రిందనే గ్రామాభిమానులు దేవాలయముకట్టించినారు. దిగుతిరపతికి స్థలమేర్పాటుచేసినారు కాని నిర్మాణముకాలేదు. ప్రతిసంక్రాంతికి చిన్నజాతర జరుగును.

ప్రకటన

డాకాఅల్లరుల విచారణ

బెంగాలురాష్ట్రములోని డాకానగరములో గతమాసము హిందూముస్లింఅల్లరులు జరిగియుండెను. వాటినిగురించి విచారించుటకై ప్రభుత్వమువారు" మెహ్బూరు"అనువారి యధ్యక్షతలో ఒకవిచారణకమిటీ నేర్పాటుచేసినారు. సమితివారివిచారణ ౧౬ జూన్‌నాడారంభమయినది. ఎత్తుకొనగానే యస్. ఎన్. ముఖర్జీగారుహిందూమహాసభపక్షమున ఒకవిజ్ఞప్తిని సమితివారికి సమర్పించుకొన్నారు. బెంగాలుమంత్రులున్ను, మంత్రివర్గమువారున్ను యిచ్చిన యుపన్యాసములు అభిప్రాయములున్ను అజాద్‌సంఘముపేరుతో యేర్పడినపత్రికలవారి వ్రాతలున్ను యీహిందూముస్లింకలహాలకు మూలకారణమని యీవిజ్ఞప్తిలో తెలుపుకొన్నారు-

ముస్లింలీగుపక్షాన ఖలీలుజమాగారు ఒకవిజ్ఞప్తిని సమర్పించుకొన్నారు. అల్లరులకు ౨ మాసాలకుపూర్వము శాంప్రసాదముఖర్జీగారిచ్చిన ఉపన్యాసాలు అల్లరులుజరుగుటకేర్పడిన కారణాలలో యొకకారణముగా విజ్ఞప్తిలో తెలుపుకొన్నారు.

బెంగాలుప్రభుత్వంవారు యీఅల్లరులకు కారణమేమో తమఅభిప్రాయం తెలుపవలసినదని మెహ్బూరుగారిని కోరినారు. మొదట హిందువులపక్షమునసాక్ష్యముతీసుకొనబడును. తర్వాత ముస్లిములపక్షాన తీసికొనబడును.తుదిలో ప్రభుత్వమువారిసాక్ష్యము తీసుకోబడును.

విద్యార్థుల యిబ్బందులు

పాఠశాలను వదలి పోవుట

వనపర్తి ౧౪-౯-౫౦:

ఇచ్చటిఉన్నతపాఠశాలయందు ౨౫మంది ఎనిమిదవ, తొమ్మిదవ, మెట్రిక్ విద్యార్థులు ఈపాఠశాలలో చదువుటకుఅయిష్టపడక లివింగుసర్టిఫికెట్లుతీసుకొని మహబూబునగర, హైదరాబాదు వెళ్లుచున్నారు. కారణమువిచారింపగా గతసంవత్సరము హర్తాలుచేసినకక్షనుబూని హెడ్ మాస్టర్ గారు పరిక్షలలో ఎందరినో ఫేలుచేసినారట,

ఒక మెట్రిక్ విద్యార్థి పరీక్షకుఫీజుకట్టినప్పటికిని హాలుటికెట్టురానందున పరీక్షకు హాజరుకాలేకపోయెనట. హాలుటికెటునుగూర్చి హెడ్ మేష్టర్ గారిని విచారింప, కోర్టునాజరుతో విచారించుమని సెలవిచ్చినారట. ఈవిద్యార్థి హర్తాల్‌లో ప్రధానముగాపాల్గొనినవాడు.

(స్వ.వి)

...ంమెట్టు రైల్వేబస్సు కండక్టరు దుండగము

—

...తీయ ౫ంఘసలీ సాయంకాలము ౬ గంట ...అక్కాబావుపేటనుండి ఖమ్మంవచ్చు బస్సు వచ్చుచుండుటచే అదినం ఆలస్యముగా వచ్చుచుం... వైరా దాటిన తరువాత వాపములు కల్గిన ఎద్దు ...ద్దువాల్లు ఎదురుగా కల్లూరు వైపు పోవుచుండె... రోడ్డు కెడల్పు తక్కువగా యున్న ప్రదేశ... బండ్లమనుష్యులు బండ్లనుండి దిగి సరియైన పక్కకు తీసుకొని యుండిరి. బండ్లమనుష్యులు ఎ...ద్దులను పట్టుకొని నిలువుము చేయుచున్నారు. బస్సు నిమ్మదిగనే సాగిపోవుచుండెను. చివరబండియొక్క వాపసములు బస్సునకు కొంచెము తగిలి ఒక గీతప...డి, అచ్చుటరంగు పోయినది. దీనిపై బస్సు కండక్టరు గారు బస్సు ౧౦గజములు దూరము వెళ్లినంతనే ఆపి ...దిగివచ్చి ఆగ్రహపూరితులై, రాస్కెల్, ఖాం... అను ఇంగ్లీషు ఉర్దూ తిట్లను ప్రయోగించుచూ బండిమనిష్యుని చేతితో కొట్టుట గౌరవలోపమని కాలితో పిర్రలమీద తన్నులు తన్నెను. చేతులతో చెంపల మీద చెడబడవాయించెను. అంతకంతకు కోపము అతిశయించెను. పాపము బీదరైతు దండములు బెట్టుచున్నించండి, క్షమించండి, అనుమాటలు త...ప్ప, వేరేమియు పలకలేదు. కాని కండక్టరు గారు ఇంకా చెలరేగి తమ ముష్టియుద్ధ ప్రదర్శనము కొ...నింప ప్రారంభించెను. పట, పటమని ఆబీద రైతు ముక్కు-దూలము విరిగి నెత్తురుధారలుగా కారు నంతవరకు తృప్తిపడలేదు, ఆబండివాని గుడ్డలు తడి ...సినవి: రెండుదోసిళ్ల నెత్తురు కారి, అతడు నిలువబడి న ప్రదేశము రక్తమయమై పోయెను. బస్సులోను మారు పదునెనిమిదిమంది ప్రయాణీకులున్నారు అందరును చూచుచునే ఊరకున్నారు, ఒక్కరైనను, ప్రశ్నించుటకు భయపడిరో, మనకెందుకులే యనుకొనిరో మాటలాడక యూరకుండిరి.

కండక్టరుగారు తృప్తిచెంది బస్సువద్దకువచ్చి, లోనికి ప్రవేశించగనే అందులో కల్లూరునుండి ఖమ్మంకు ప్రయాణము చేయుచున్న ఖమ్మం ప్రముఖులలో నొకరగు శ్రీ పుట్టపూరి వెంకటేశ్వరరావు గారు కండక్టరుని సామ్యవచనములతో మందలించిరి. తాను అస్వస్థతగా నుండుటచే ఆపోటీకి రాలేకపోయితిననియు అట్లు ప్రాణమునకు హానిము కలుగజేయు పనులు చేయుట భావ్యము కాదనియు ...దలించగా కండక్టరు గారు తన కోపమును శ్రీ వెంకటేశ్వరరావుగారి వైపునకు మరల్చిరి. యీ...క వ్యవహారములు తమకు బాగుగనే తెలుసుననియూ బస్సు గీత పడుటచే అగునష్టము తామువ్యక్తిగతము గా కంపెనీకి చెల్లించవలసి యున్నదనియూ, కల్లు చెప్పుటకును పైకము చెల్లించుటకును చాలా వ్యత్యాసము కలదనియు, యిటువంటిచర్యలను తా మూచాలా చూచితిమనియు, అవసరమైనచో తన పైఫిర్యాదు చేసుకొనవచ్చుననియూ తిరస్కార భావముతో అమితోద్రేకముతో మాటాడిరి. అంతఅస్వస్థతగానున్న అప్రముఖులు సంభాషణలేక బస్సు ఖమ్మంస్టేషనువద్ద ఆగగనే లోనికి వెళ్లి బస్సు యిన్స్పెక్టరు గారితో జరిగిన వృత్తాంతమంతయు విశదముగా విన్నవించిరి. ఈవిషయమును గురించి తాను డైరక్టరు గారికి తంతినీయదలంచితిననియును తెలియజేసిరి. అంతయును స్పెక్టరు గారు తంతినీయనవసరము లేదనియూ, ఒక కాగితముపై ఫిర్యాదు వ్రాసియివ్వమనియు కోరిరి. ఆ ...పై వారు విషయమును విశదముగ విపులీకరించుచు యిన్స్పెక్టరు గారికి లిఖితపూర్వకముగా వ్రాసియిచ్చిరి. ఇప్పటికి పదిదినములకు పైగా జరిగినది. ఇంతవరకును ఏలాటిచర్యయూ గైకొనలేదు.

ఇన్స్పెక్టరుగారిని శ్రీ వెంకటేశ్వరరావుగారు మధ్యమధ్య హెచ్చరించగా యింతవరకునూ ఆ కండక్టరు యొక్క స్టేటుమెంటు గైకొనలేదనియూ, తీసుకొనిన తరువాత తమకు తెలియపరచెదమనియునూ చెప్పిరట. యీ స్టేటుమెంటు ఎప్పుడు తీసుకొందురో ఏమో తెలియదు. కండక్టరుపై రుజార్జి నెపారు సింగుగారు, ఇతడు యీ స్వల్పవిషయమునకు యింతఆగ్రహించి ఆబీదబండివానిని బాధించెను.

అధికారులు యీవిషయమును విచారించుచూ, ఇకమీద ఇట్టిచర్యలకు తావులేకుండా చూడగలందులకు ప్రార్థన.

ఇట్లు
క్షేమాభిలాషి.

వృద్ధవివాహం

మొన్న వైశాఖబ॥విదియరోజున చిట్యాలపెల్లి గ్రామములో (తా॥ కరీంనగర) ఒక వివాహము జరిగినది. వధువు రా॥హన్మంతరావు, చిట్యాలపెల్లి వాసి, గారి కూతురు ౧౬ సం॥ వయస్సు, వరుడు సుమారు ౫౫ - ౬౦ సం॥ వయస్సుగల వృద్ధుడు. వడుకాపురం తా॥ ...బాదు నివాసి (నారాయణరావుగారు) వరునికి ౧౦౦౦ రూ॥ వరదక్షిణ కూడానట. పాపము, తండ్రికూతురులిరువురు యీ వివాహమునందేలాంటియిష్టపడక దుఃఖించుచుండిరట, కాని విద్యావిహీనులగుటంజేసి యేలాంటిచర్య గైకొనజాలకుండిరి. యీవివాహ కార్యకర్తలు వధువు అన్నగారైన రా॥సంజీవరావుగారు, శాస్త్రవిద్యావంతులేనని చెప్పొచ్చు. రా॥ నర్సింగరావు (సంజీవరావు గారిమామ) వెదిరెనివాసి, రా॥ కేషవరావుగారు వరుని మేనమామ, రా॥ప్రకాశరావు, వెదిరెపట్వారి, రా॥సంజీవరావుతప్ప తదితరులందరు వెదిరె నివాసులై, వీరందరు వృద్ధులై. వరుడు వివాహితుడే కాని సంతానలేమిచే యీవివాహమట. వధూవరులు వివాహానంతరము వెదిరెకే యేతెంచినారు. వరుడగు రా॥నారాయణరావు తల్లి వ మొదటి భార్యకు తెలుపక యీకార్యము జరిపాను. యిది వారికిగిట్టదట. యిట్లా కన్యలను చెరిచి వారిని లేపోమాపో విడిచి పరలోకగతులగు వృద్ధులింకెందరుగలరో మనయీ దౌర్భాగ్యదేశమందు యీలాంటివరులకు మరియు కార్యకర్తలకు ఈశ్వరుడు బుద్ధినొసంగుగాక,

ఇట్లు
డా॥ వి. ఆర్. రావు.

ఈరానీల దండయాత్ర

(స్వ.వి.)

సదాశివపేట ౬అమర్దాదు ౧౩౫౦

అమర్దాదు౫వ తేదీనాడు సాయంత్రము యిక్కడికి సుమారు౨౦మంది ఈరానీలు మొమిన్పేటనుండి నెత్తిగాగైకొనిన పదిబండ్లలో అక్కడి పోరులు చెల్లించుకొనిన రంరూపాయలదుడుపు అతోను మరియు ముగ్గురు పోలీసుకాన్స్టేబులులతోను విచ్చేసిరి. వారురాగానే ఈగ్రామపోలీసుపటేలు మరియు కొందరుపోలీసుఉద్యోగస్థులు వారిని విచారించుకొనమొదలిడిరి. వారు గ్రామము వెలుపల బండ్లునిలుచుచోటలో గుడారములునిర్మించుకొని వాసమేర్పరచిరి. ఈవార్త అప్పటికప్పుడే గ్రామమంతయు వ్యాపించి ప్రజలలో గొప్పభీతావహము ఉద్భవించెను. మరునాడు ఈరానీలు తమకార్యక్రమమును ప్రారంభించిరి. కొందరు కంటి అద్దములనమ్ముచుండిరి కొందరుచుట్టుపల్లెలకు చందాలవసూళ్లకుపయనమైరి. ఈ గుంపునాయకుడు పోలీసుపటేలుమరియు యిరువురుపోలీసుజవానులతోసహా గ్రామములో చందాలు వసూలుజేయ మొదలిడెను. ఆనాడుయిక్కడ సంతజరుగుచుండెను. సంతలో సరుకులనుఅమ్ముటకై వచ్చిన చిల్లర వ్యాపారులవద్ద చందాలువసూలుజేయ మొదలిడిరి. చందా లిచ్చుటకు నిరాకరించినవారిని భయపెట్టివసూలుజేయుచుండిరి. ఈరానీలు విచ్చేసినవార్త అప్పటికప్పుడే చుట్టుపట్ల పల్లెలందుకూడా వ్యాపించుటచే ప్రజలు భీతావహులై సంతకువచ్చుటయేమానిరి. వచ్చినవారుకూడ త్వరగ తమపనుల నెరవేర్చుకొని అప్పుడే వెళ్ళిపోయిరి. ఇక సాయంత్రమునుండి ఆడ్తిదుకాణదారులు మరియు సాహుకారులవద్ద వసూళ్లు మొదలుచేసిరి. వీరుమన గ్రామమందు యెక్కువరోజులుండిన యిబ్బందులుకలుగుననియు అందువలన వచ్చినవారికి వెంక్కలు చెల్లించుకొని పొగనంపవలెనని పోలీసువారు సమాధానము చెప్పుచుండిరి. ప్రజాహిత కార్యములంటే ఒక్కపైసాకూడ యివ్వని మహాశయులుకూడ కిక్కురుమనక ఒక్కొక్క అర్ధరూపాయికి తక్కువ కాకుండ ముడుపులు చెల్లించుకొనిరి. వీరుయిక్కడమరికొన్ని రోజులుండి ... మారు ... చుట్టుపట్లపల్లెలందు తమదండయాత్ర ... ఇజహీరాబాదు (ఎక్కలి) ప్రేరు మారుచ్చుది. వీరశైవ సమాజమయ్యా అని మొదపెట్టిన్య సమాజము, స్నేహితనతయెట్టిది? ... సంఘమున్నను ... తసంస్థలు ప్రజాప్రబోధముకై ... కృషిసలుపుచున్న యట్టిపెద్దపెద్ద గ్రామములందు యీపనిజరుగుచుండిన అమాయకజనము చేరూడిన పల్లెటూళ్ళగతి యింకెట్లుండునో యేమో-

వింత శిశువు

—

కోశిజాగీరులోని చెన్నచేదు అనే గ్రామంలో ౧౦ అమర్దాదు ౫ంఫ తేదినాడు ఒకబోయమనిషిగా లెమ్మ అనుఅమెకు ఒక ఆడపిల్ల పుట్టినది- ఆపిల్లకు కన్నులలో గ్రుడ్లులేవు, ముక్కు-ఆకారం కొద్దిగా ఉన్నది కాని ముక్కు కొర మూడుఅంగుళాల పొడుగుగల తొండంవలెనుండి వ్రేలాడుతూ ఉన్నది- ఆతొండం క్రిందనోరు ... నూక్ష్మంగా ఉన్నది- పాలుత్రాగడం చాలా కష్టంగా ఉన్నది- పాలుపిండి కొద్దికొద్దిగా పోస్తే త్రాగగలదు- కుడిచేతికి మూడు వ్రేళ్లే ఉన్నాయి- ఆబిడ్డజీవించియేయున్నది- చాలామంది వింతగా వెళ్ళి చూస్తున్నారు-

“రాజా”గారి మోసము

కరాచీనగరమునుండి ఒక రాజాగారు హైదరాబాదురాజ్యానికి వేంచేసియుండిరి. వారు ఒక లోభాను తమసేవలో కితీసుకున్నారు. సికింద్రాబాదులో ఒక మార్వాడి రాజాగారిని ఆశ్రయించినాడు. “ఓమా రాజ్యంలో కట్టె సామానుచాలా అగ్గువ, మా అడవులంతా నీకు కోట్టుకొని అమ్ముకొనేదానికి అగ్గువకు త్తాను ఇస్తానులే” అని అర్థంగా మార్వాడికి చెప్పినాడు. మార్వాడీ పగటికలలు కనినాడు. ఇంకేముంది, నేను కొంతకాలములో నే నవకోటినారాయణుడను అవుతానుఅని అనుకొని రాజాగారికి ౫౦౦ రూపాయిలు సంచకారం కూడా యిచ్చుకొన్నాడు. రాజాగారు పల్లికనబడలేదు ఏమి సంగతి రాఅని విచారించగా ఆరాజాగారిపేరు చమన్‌లాల్ అనిన్ని అతనికి రాజ్యంలేదు ... వు ఏలేవుఅనిన్ని తన ౫౦౦ రూపాయిలు స్వాహా అనిన్ని మార్వాడీకి తెలిసింది. దేవుడాఅంటు సికింద్రాబాదు కొత్వాలులో మిత్రుగారియెదుట కేసు పెట్టినాడు. “రాజా” చమన్‌లాలు గారిని పోలీసులు పట్టుకొన్నారు. కోర్టువారు ౫౦౦రూ॥ జమానతు పై “రాజా” గారిని విడుదలచేసినారు. కేసు విచారణలో ఉన్నది.

నా పొరపాటు

చిత్తూరు ఆంధ్రమహాసభసందర్భమున వెలువడిన “ఆంధ్రకేసరి” యొక్క ప్రత్యేకసంచికలో ప్రకటితమైన వ్యాసమునందు “ఆయుర్వేద కళ” యను మాసపత్రికను పేర్కొనుట మరచితిని.

“ఆయుర్వేదకళ” యను మాసపత్రిక హైదరాబాదునగరమున శ్రీమాన్ వేదాల తిరుమల వేంకటరామానుజస్వామిగారి సంపాదకత్వమున జనవరి ౧౯౪౧నుండి సక్రమముగా వెలువడుచున్నది, సమర్థులును, ఉత్సాహవంతులును నగు సంపాదకుల శాస్త్రవిషయికములగు నీపత్రికలోని వ్యాసములను అందరును చదువుటకు ఇంపుగా నుండునట్లు బాగుగా వ్రాయుచున్నారు; ప్రత్యేక శాస్త్రవిషయములకై యుద్దేశింపబడిన పత్రికలు సర్వజనుల ఆమోదమును బడయుట అసాధారణమని చెప్పవలసినపనిలేదు. ఈపత్రిక ఆంధ్రసోదరులవలనను సోదరీమణులవలనను ఎక్కువగా పోత్సహింపబడునని ఆశించుచున్నాను.

“ఆంధ్రకేసరి” లోని వ్యాసము ... యునప్పుడు నావలనజరిగిన అపరాధమును క్షమింప విద్వద్వర్యులగు సంపాదకులను ప్రార్థించుచున్నాను

మాడపాటి హనుమంతరావు

ఇండియా ఇంజనీయర్ల సంస్థ

ప్రధానమంత్రిగారికి సన్మానము

పధానమంత్రిగారి ప్రత్యుత్తరము

౧౮—౬—౧౯౪౧వాడు ప్రధానమంత్రి రై-అ సర్ అక్బర్ హైదరీగారి గౌరవార్థము ఇంజనీయర్లసంస్థవారు విందుచేసిరి. ఆసందర్భములో ఆసంస్థయొక్క అధ్యక్షులిట్లుప్రధానమంత్రిగారితో మనవిచేసుకొనిరి,

పూజ్యామాత్యా!

తమకు మాసంస్థపక్షాన స్వాగతమర్పించుకొనుచున్నాను. తాముమాసంస్థలో గౌరవసభ్యులుగానుండుట కంగీకరించినందులకు మాయింజనీయర్లు చాలాగౌరవింపబడినారు. యిండియాఇంజనీయర్లసంస్థలో చెమ్సుఫర్డుప్రభువుగారి కాలము నుండి నేటివరకు వైస్రాయీలు గౌరవసభ్యులుగా ఏర్పడినారు. ఇండియా ఇంజనీయర్లసంస్థ ౧౯౨౦ లో ఏర్పడెను. దానిప్రారంభకులు చెమ్సుఫర్డుప్రభువుగారు దానిబంగ్లాప్రారంభమును చేసినది ఇర్విన్ప్రభువుగారు. దానికిశాఖలు కలకత్తా బొంబాయిమద్రాసు లక్నోడిల్లీ మైసూరు హైదరాబాదునగరాలలో ఏర్పడినవి. హైద్రాబాదుశాఖ తమచే ౧౯౩౪ లో స్థాపింపబడెను. తమఆశీర్వచన సహాయములచేతను రాజాధర్మకర్ణబహద్దరుమంత్రిగారి ఆదరణచేతను ఈసంస్థ బాగా వృద్ధికివచ్చుచున్నది. తమసచివత్వములో ఈరాష్ట్రములో రోడ్లు, రైలుబాటనదులపై వంతెనలు విశేషముగా నిర్మింపబడినవి. నిజాంసాగరువంటి నీటిపారుదలకాలువలు జిల్లాలలో త్రాగుడునీటివసతి, ఉస్మానియా విద్యాపీఠము, చక్కెర, కాగితం, సిమెంటుపరిశ్రమలు ఇట్టి ఎన్నియో స్థాపితమయ్యెను. ఇంతేకాదు ముందుకాలానికి గూడ కొత్తస్కీములేర్పాటైనవి. తుంగభద్రగోదావరి కృష్ణానదులక్రింద కాలువలుతీయుట, వాటిద్వారా విద్యుత్తుఉత్పత్తిచేయుట, దానిద్వారా రాష్ట్రపరిశ్రమల వ్యాపారాభివృద్ధికలిగించుట ఇవన్నియు జ్ఞాపకంచేసుకుంటే మిమ్ములను డాక్టర్స్ లు ఇంజనీరుగా పరిగణింపవలసినదే

శ్రీవారిజవాబు

అందుపై రై. అ. ప్రధానమంత్రిగారిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి.

ఈగౌరవముకై నేను యీ సంస్థకుకృతజ్ఞుడను మూడేండ్లక్రిందటనే యీసంస్థను నేనుప్రారంభించినను ఇంతలోనే చాలాఅభివృద్ధిపొందినది ముఖ్యంగా రాజాధర్మకర్ణగారిశ్రద్ధ యిందు బాగాఉన్నది. మీరునన్ను "గొప్ప నిర్మాత" అని సంభావించినను యీసంస్థసభ్యులే నిర్మాణాభివృద్ధికి కారణంఅని అంటున్నాను. మీఇంజనీయర్లలో అత్యుత్తములగు అలీనవాజ్జంగు బి॥ గారు ఈరాష్ట్రానికిచేసినసేవ చాలాగొప్పదని ముఖ్యముగా చెప్పవలెను ౨౦ ఏండ్లక్రిందట నేనూ లాయిడ్ జోన్సుగారున్నూ మంజీరావద్ద అలీనవాజ్జంగుగారినికలిసియుంటిమి. అచ్చటఇండియాలో రెండవదైన నిజాంసాగరు ఆనకట్టకట్టబడెను. ఈరాష్ట్రములో ప్రతివిషయములోను గొప్పఅభివృద్ధిని ప్రభుత్వము గావించినారు. ఇంజనీయర్లు నిర్మాణకర్తలు. వినాశకారులుకారు. వినాశముచేయుటకే తెలిసినట్టివారు వినుర నలకు దిగుచుందురు.

ఈఅభివృద్ధిఅంతా మ-ఘ-వ-శ్రీ నిజాంప్రభువుగారి మూలాననే కలిగినది. శ్రీవారి ముప్పైయేండ్లపరిపాలనలో హైద్రాబాదు గుర్తుపట్టనట్లుగా మారిపోయింది. శ్రీవారిమూలాననే ఐక్యతకల హైద్రాబాదురాజ్యము నిర్మాణముపొందుచున్నది. దీనికి బ్రిటిషుసామ్రాజ్యములో అత్యుత్తమ మగుదర్జాలభించగలదు.

అమెరీ ఉంటేయేమి? పోతేయేమి?

రాజేంద్రప్రసాదుగారి విమర్శ

మద్రాసు హిందూపత్రికావిలేఖరి బాబూ రాజేంద్రప్రసాదుగారిని వార్తాలో కలుసుకొని ఇండియామంత్రియైన అమెరీగారు మంత్రిపదవిని వదులుకొందురను వదంతులున్నవనిచెప్పగా బాబుగారిట్లు సెలవిచ్చిరి.

"అమెరీగారు ఇండియా ఆఫీసులో ఉంటేఏమి? లేకదానినివదలుకొంటేయేమి? అదినాకేమిన్నీప్రధానంకాదు. ఈ యుద్ధం వచ్చినతర్వాత ఒకఅంశము విశదమైపోయినది-ఏవర్గమునకుజేరినవారయినను ఇంగ్లీషువారందరునుఒకవిషయముపై యేకాభిప్రాయులయియున్నారు. వారు హిందుస్థానముపై రాజకీయముగాగాని ఆర్థికముగాగాని తమఅధికారమును యేమాత్రమున్ను వదులుకోరు ఇప్పటి బ్రిటీషుమంత్రివర్గము అన్నివర్గాలప్రతినిధులతో చేరునట్టి జాతీయవర్గముగాఉన్నది-అట్టి మంత్రివర్గముయొక్క పద్ధతికి అమెరీగారు లోబడినట్టివారు.

చర్చిల్ ప్రధానమంత్రిగారును, బ్రిటీషు మంత్రివర్గమున్ను యిండియావిషయమై బుద్ధిపూర్వకముగ మౌనముద్రవహించుటలో యేమి యుద్దేశమున్నదనిప్రశ్నింపగా రాజేంద్రప్రసాదుగారిట్లనిరి-"చర్చిలుగారికి బ్రిటిషుమంత్రివర్గానికి యిపుడు యుద్ధములో పూర్ణమయినశ్రద్ధయున్నది- ఇండియామువ్చటను ఇండియామంత్రికే వదలినారు-వారుఇండియానుగూర్చి యేమిన్నీ పట్టించుకోరు-యూరోపుజనులు ఏషియా ఆఫ్రికాఖండముల లోనిబలహీనజాతులపై యేవిధముగ అధికారము చేయవలెనో, యేవిధముగ లాభముపొందవలెనో అట్టివిషయములలో స్వాతంత్ర్యము సంపాదించుకొనుటకై ప్రయత్నాలుచేయుచున్నారు-చర్చిలుగారు, వారిమంత్రివర్గము, ఇష్టపడనీ యిష్టపడకపోనీ ముందురానున్న ప్రపంచపరివర్తనలో యిండియాకుగూడ స్థానముండకపోదు-నియంతలు చిరంజీవులు, ప్రజాప్రతినిధుల వేషములువేసికొని అల్లిబిల్లి తత్వాలతో పగటికలలను కనుచున్నారు- భావికాలములో యీనాడు అసహ్యించుకొనబడునట్టి జాతులకు క్రొత్త శక్తిని దేవుడు ప్రసాదించకపోడు.

హిందుస్థానములోజరుగుచున్న స్వాతంత్రోద్యమము యెట్లుపరిణమించునుఅనుప్రశ్నకు ప్రసాదుగారిట్లుచెప్పిరి-సత్యాగ్రహము ఇంకనుయెక్కువగును- యుద్ధముముగిసినవెంటనే అపారమయిన పరిణామమును పొందును- లేదా ఇంతలోపలనే హిందుస్థానమునకు స్వాతంత్ర్యములభించవచ్చును-గాంధీగారిఆదేశము సరిగా పాలింపబడునట్లయిన యిప్పటివలెనే ఉద్యమము అహింసాయుక్తముగసాగును-అట్లుకాకుండ ఏమిచిక్కులు అపాయములుసంభవించునో చెప్పజాలము- రాజేంద్రప్రసాదుగారు విశాఖపట్టణములో సింధియా నౌకాపరిశ్రమాలయమునుయొక్క ప్రారంభోత్సవమునకు పుటకు వెళ్ళినారు-

పద్మనాయక

(వెలమవారి జాతీయ మాస పత్రిక)

సంపాదకుడు: దర్గవాల లక్ష్మీసత్యనారాయణరావుగారిట్లు ప్రచురణార్థం తెలియజేయుచున్నారు-

"మాపత్రిక యీనెలముఖ్యముగ వెలువరించవలసియున్నది. అయితే నేనీమధ్య నైజాంరాష్ట్రసంచారసందర్భమున నెలాయిరువదిరోజులకు పైగానుండవలసివచ్చుటచేతను, డబ్బుపంపినను బెజవాడనుండి కాగితంసకాలంలో ముద్రాశాలకు సప్లయిచేయనికారణంచేతను సకాలములోపత్రిక వెలువరింపకపోయినది,

గావున గతరెండుమాసములతోబాటు పత్రిక యీనెలాఖరులోగా సాధ్యమైనంతత్వరలో వెలువరించబడునని మాపద్మనాయక పాఠకులకు తమపత్రిక ద్వారా తెలియజేయనైనది"

(సంపాదకుడు)

సంవత్సరము చందా
౬ హాలి రూపాయిలు
ఆరుమాసాలకు
౩ రూపాయిలు
బ్రిటిషిండియాలో
సం॥ చందా
౫-౮-౦ శిల్లారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 16 | **Hyderabad-Dn** | **Monday 23rd June 1941** | **Number 15**

ఖజాన్చీ

ఉత్తమ టాకీలలో గణనీయమైనది

హైదరాబాదు విజెల్ టాకీసులో ఇంతలో "ఖజాన్చీ" అను టాకీచిత్రముప్రదర్శింపబడుచున్నది. ఇందు హిందీ ఉర్దూ టాకీలలోపరిచితులుకాని కొందరు నటీనటులున్నారు వారు ఉత్తమభారతీయ టాకీనటులలో చేరువారైయున్నారు. ఈటాకీ పంచోలీ ఆర్టుపిక్చరువారిచేనిర్మముచేయబడినది. ఇందలికథ ఒకప్రేమగాథ కాలేజి విద్యార్థులలో ఒకరును విద్యార్థినులలో ఒకరును ప్రేమించుకొంటారు. ఆప్రేమమొదట నిరసనతో ప్రారంభమై తుదకు గాఢమగుప్రేమగా పరిణమించును. కాని విద్యార్థితండ్రి ఖజాన్చీఅయినవాడు ఒకఅన్యాయమైన అపరాధములో ఇరికింపబడి. గౌరవరక్షణార్థముదాగుకుంటాడు. అరంగమున కన్యకతండ్రి నవలివల్లి ఆమెను విద్యార్థికియ్యనొల్లరు. కన్యకమాత్రం పట్టువదలదు. తుదకు ప్రొద్దుపోలానికిలోబడవలసివచ్చును. మాతన వరుడౌకదుర్మార్గుడు. కథ యీవిధంగా పెరుగుతుంది. కథంతాచెప్పవలెనంటే చాలావ్రాయవలసివచ్చును. తుదిలో ఖజాన్చీనిర్దోషియని తేలుతుంది. విద్యార్థికే కన్యకతో పెండ్లియగును.

ఈటాకీలోని కథలో మొదటిసగభాగము కడుపుబ్బ నవ్వించే హాస్యరసముతో కూడినది. కాలేజీ "పొట్టిగాండ్లు" అల్లరి కాలేజీ విద్యార్థినులవినోదాలు కథానాయికా నాయకులైన యువతీయువకుల సరసాలు విరసాలు తగవులు, కసరులు, తుదకు గాఢమగుప్రేమ ఇవన్ని చాలా హాస్యరసముతో కూడినవి.

కథయొక్క రెండవభాగము అత్యంత విషాదముతోకూడినది. ఖజాన్చీకి కలిగినకష్టాలు, అతని ఘోరానుభవాలు, దిక్కులేనితనము, నేరాలపై నేరాలుమోపబడుట, ఇవన్నియుశోక రసముతో ప్రకటించినారు. సుఖాంతముగా కథముగియుటచేత ప్రేక్షకులానందించుదురు.

ఈఖజాన్చీఅను పేరుగలటాకీలో పాల్గొన్నవారిలో ఖజాన్చీపాత్రధారి, కథానాయికపాత్రధారిఅయిన రమోలాకథానాయకుడు, అతనిచెల్లెలుపాత్రధారియగు మనోరమాఅన్నగుమతి అద్భుతముగా అభినయించినారు. రమోలాకంఠము, గానము, అందముచందము చాలాఆకర్షణీయంగానున్నది. మనోరమాగానము, అభినయము ఏమిన్ని తక్కువయైనవికావు. కాని రమోలామాత్రము కాంతాఆప్టే, హంబ్లీకరు, నలినీ మున్నగువారికేమాత్రమును తీసిపోనిదైయున్నది.

ఆంధ్రమహాసభ స్థాయిసంఘము

కార్యకారిణీసభ సమావేశచర్య

౧౫-౬-౧౯౪౧ ఫ-

ఈక్రిందివిషయములు నిర్ణయింపనైనవి.

ప్రచారకులు అర్గనైజర్లు నియమించువిషయము ఆలోచించనైనది. ఇదివరకు వచ్చినదరఖాస్తులు చాలాకాలముక్రిందివి. కనుక గోలకొండపత్రికలో మరొకప్రకటనచేసి ఏయేజిల్లాలో ఎందరుఅవసరమో జిల్లాసంఘములనుంచి తెలిసికొని తేదినిర్ణయముచేసి అభ్యర్థులను రప్పించుకొని నియమించవలయును.

స్థాయిసంఘముకార్యదర్శిగాను డబ్బుతీసికొనుటకు "ఆంధ్రనిధి" ప్రోగుచేయుటకు ఈక్రిందిసభ్యులుగల ఉపసంఘమునియమింపబడెను-

రావినారాయణరెడ్డిగారు, పి-శ్రీనివాసరెడ్డి మందుముల రామచంద్రరావు, తెలుకుంట్ల వేంకటేశ్వరరావుగుప్త,వట్టికోట ఆళ్వారుస్వామి, చిక్కపల్లి రామచంద్ర రావుగారలు

ఈఉపసంఘమున శ్రీవట్టికోట ఆళ్వారుస్వామిగారు ఆమంత్రకులుగఉండి పనిచేయుదురు.

జమాబందీమురాఫాలు, జమాబందీ కాగిదాలకు కోర్టుఫీజుతొలగించుటకై, రుసూము అదాలతుచిత్తుశాసనమును, సవరణను ప్రవేశపెట్టియుండిన సభ్యులను చిన్నరైతులకు ఆర్థికముగా స్వల్పలాభముకలుగుటలో విశాలహృదయముతో ఈచిత్తుశాసనమునకు అనుకూలముగాఓటుచేసిన ఇతరశాసనసభాసభ్యులను ఈకార్యకారిణీసభవారు ప్రశంసించుచున్నారు-కోతులాపురంలో ఉత్సవసందర్భమున ఇటీవల సంభవించిన విషాదపరిసితులు పరిశీలించి సత్యాసత్యములను ఒకనివేదికను సిద్ధపరచి తెలుపుటకు శ్రీఅధ్యక్షులవారిని ఈకమిటీవారు కోరుచున్నారు-

జయపూరు ప్రజామండలి గాంధీగారిసలహా

జయపురసంస్థాన ప్రజామండలి తరఫునకొందరుసభ్యులు మహాత్మగాంధీగారిని కలుసుకొన్నారు ఆసందర్భములో జమ్నాలాల్ బజాజ్‌గారుకూ అప్పటయుండిరి. జయపూరులో రాజకీయపరిస్థితి చాలాశోచనీయంగా ఉన్నదనియు, ప్రభుత్వమువారితో సహకారంచేసి పనిచేయుటకు మండలివారెన్నిమారులు ప్రయత్నించినను లాభములేకపోయినదనియు ప్రభుత్వమువారు మండలిపైద్వేషమును ప్రకటించినారనియు, రాజ్యాంగ సంస్కరణలిచ్చు ఆలోచనఏమున్నీ వారికిలేదనియు ప్రజలకుండే ముఖ్యమైన ఇబ్బందులైనా తొలగించుతారా అంటే అదియులేదనియు. ఇట్టిసందర్భంలోమండలివారు సత్యాగ్రహమైనా చేయవలసియుంటుందిలేదా ప్రభుత్వమువారేమిచేసినా తాత్కాలికంగా ఊరకుండవలసి యుంటుందని యీసభ్యులు గాంధీ గారితో మొరపెట్టుకొన్నారు. అంతర్జాఅందుపై గాంధిగారు వారితోయిట్లన్నారు తీయురిస్థితులు సందిగ్ధముగనుండుటచేత ఏదేశీయసంస్థానములోకూడ ప్రతిఘటనకార్యమునుచేయుటకై తామభిప్రాయమునుయీయనని చెప్పిరి. అట్టిపరిస్థితి యేర్పడువరకు మండలివారునిర్మాణ కార్యక్రమములో ముఖ్యముగా వయోజనవిద్య, గ్రామాలలోవైద్యసహాయం, వ్యవసాయకుల ఆర్థికాభివృద్ధియీమూడింటిని బాగాప్రచారం చేయవలెనని చెప్పిరి.

జయపూరుసంస్థానమందలి ఒకగ్రామములో రైతులకుకష్టదాయకమగు బందోబస్తువిధానమును ప్రభుత్వమువారు మోపుచున్నారని మండలివారు చెప్పగారైతులు సత్యాగ్రహం చేయవలసినదని గాంధిగారుచెప్పిరి అయితేరైతులు అట్లుచేయుటకుముందు అహింసనుపాటించవలెను. కష్టనష్టాలను సహించవలసియుండును

పోలీసులకు - అరబ్బులకు కలహము

౧౯జూన్ నాడుమధ్యాహ్నము హైదరాబాదునగరములోని ముషీరాబాదులో పోలీసువారికిని అరబ్బులకును గొప్పకలహముజరిగెను. తత్ఫలితముగ ౭మందికి గాయాలుతగిలినవి. అందొకడు చనిపోయెను. చనిపోయినవాడు మంగలివాడు. దెబ్బలుతిన్నవారిలో ౭గురు పోలీసు జవానులు, ౧అరబ్బు, ౧గొల్లఅయియున్నారు. దీనికి కారణము అరబ్బులకును కొందరికిని కొట్లాటయేర్పడినదని ముషీరాబాదు పోలీసులకు తెలియగానే బషీరుఅహ్మద్ సదరుఅమీనుగారు ౨౫ మంది పోలీసుజవానులతో కలహారంగమునుచేరెను. పోలీసువారు లాఠీలుతీసికొనిపోయియుండిరి. కలహస్థానమువద్దఅరబ్బులు౧౫మందివరకు జంబ్యాలు, కత్తులు, లాఠీలు, తుపాకులుధరించియుండిరి. పోలీసువారు అరబ్బులనునిరోధింపజూచిరి. అరబ్బులు పోలీసువారిపైపడిరి. రెండుమారులు తుపాకికాల్చిరి. కానిగురితప్పెను. ఈకలహమునకు కారణమిట్లు చెప్పబడుచున్నది.

పి-సత్తయ్యఅను ఒకగొల్ల ఒకబావినిఆక్రమించుకొనుఉద్దేశముతో అరబ్బులను సహాయముగా పిలిపించుకొనెను. అందుపై రెండవపార్టీ గొల్లలు ప్రతిఘటించిరి. మరొకకారణమిట్లు చెప్పబడుచున్నది. రెండుమూడుదినాలకుముందు సత్తయ్య తనమామతో తగవులాడుచుండెను అప్పుడు చాటపట్టుకొనిపోవుచున్న యిద్దరుముగ్గురు అరబ్బులు యీవ్యవహారములో జోక్యము కలిగించుకొనిరి. అప్పుడే కలహము ప్రారంభమై ఆ రటితోనె నిలిచిపోయెను. కాని మూడుదినముల తర్వాత యీఅరబ్బులు గొల్లవారితో కలహముపెంచుకొనిరి- అక్కడకొందరుఒడ్డరులు పనిచేయుచుండిరి- వారుగొల్లవారికిసహాయమువచ్చిరి. అరబ్బులు వెళ్ళిపోయి కొంతకాలములో మరికొందరినిసహాయముగాతీసికొనివచ్చిరి. మరొకకారణమిట్లు చెప్పబడుచున్నది. అరబ్బులవద్ద సత్తయ్య బాకీతీసికొనియుండెనట. దానిసందర్భమున యీకలహముజరిగెనందురు. పోలీసువారికొక అరబ్బుమాత్రమేదొరికెను. తక్కినవారందరు తప్పించుకొనిపోయిరి.

సర్ యాఖూబ్‌గారి ప్రశంస

హైద్రాబాదు రాజ్యాంగసంస్కరణలసమాలోచనాధికారులుగా నియుక్తులయియున్న సర్ మహమ్మదుయాఖూబుగారు భారత సేనానియగు సర్ క్లాడు ఆచిన్‌లెకుగారు యిటీవల హిందుస్తానీలతో సంప్రతించిన సందర్భమునుగూర్చి యిట్లుప్రశంసించిరి "సర్ క్లాడుగారు సేనాధిపతియయినతర్వాత సేవలో క్రొత్తమార్పులుచేసినారు. సైన్యమంతటను క్రొత్తపద్ధతులను ప్రవేశపెట్టినారు. వారు ప్రజాభిప్రాయమునకు ప్రాధాన్యతనిచ్చుచున్నారు. ఇటీవల తనఆశ్వర్యములో ఒకసమాలోచకసంఘము నేర్పాటుచేయ నిశ్చయించినారు. భారతీయసైన్యములో ౫ క్రొత్తపటాలాలను వీరేర్పాటుచేసినసంగతివిని దేశీయులు వీరినభినందింపగలరు. రాష్ట్రీయసేనాదళములనేర్పాటుచేయుటలో కంపెనీవారికాలములో గొప్పసేవచేసిన ఆయోధ్యాపరగణాలలోని రోహిల్‌ఖండును మరువరాదు. ఇంతవరకు సైన్యములో రోహిలాలకు మంచిస్థానముండెను- కాని యిటీవల వారిప్రాముఖ్యత తగ్గినది. ఈలోపాన్ని భారతసేనానిగారు సవరించగలరని సర్ యాఖూబుగారభిప్రాయమిచ్చిరి.

కొన్ని తాలూకాలలో పన్నులఆపుదల

హైదరాబాదుప్రభుత్వంవారు రబీపన్నులను ౭౫౮౮౭౦ రు, వలన కొన్ని తాలూకాలలో ఆపుదల(బరాయిందా) చేసియున్నారు. తుల్జాపూరులో ౧౮౩౭౧ రు పరెండాలో ౧౮౩౩౩ రు, సింధు నూరు లో ౨౮౩౧౫౧ రు మాన్వి లో ౧౦౭౭౦౮ రు, గంగావతిలో ౩౭౭౯౧ రు, విండునూపూరులో ౨౬౮౭౪ రు, కుష్టగిలో ౩౫౮౯ రు ఈప్రకారం ఆపుదలచేయబడినది.

ఆర్యసమాజం అక్బరు బాజారు

అరవవార్షి కోత్సవంత్రృతనామ సంవత్సరఆషాఢ శు ౨-౩ - ౨౬-౨౭-జూన్ ౧౯౪౧ జరుగగలదు విద్వాన్ శ్రీ. పం. మహేంద్రప్రతాప్‌జీ. శ్రీపం.మురారిలాలుజీ మున్నగువారు పన్యసింతురు.

ఇట్లు మంత్రి

వి. రాజయ్య

అభినందన సభ

ఆంధ్రయువతీమండలి-హైదరాబాదు

౨౫జూన్ బుధవారంనాడు సాయంకాలము ౬గంటలకు రెడ్డిహాస్టలుభవనము (హనుమాన్‌టేకి)లో ఎనిమిదవ మహిళా సభాధ్యక్షురాలగు శ్రీమతిరంగమ్మ ఓబుల్‌రెడ్డిగారిని సన్మానించుటకును. వారిపంచాదివానందంను అభినందించుటకును, సభలోగును-శ్రీరాణీశ్రీలక్ష్మీదేవి(పాపన్నపేటసంస్థానం)గారు అధ్యక్షతవహించుటకు దయతో అంగీకరించినారు-

కోళ్ల ప్రదర్శనము

ఇంతలో హైదరాబాదులో కోళ్ళయొక్కయు, పండ్లయొక్కయు ప్రదర్శనముజరుగునుగావిలో పాల్గొనువారందరు౨౫ నవంబరులోపల వ్యవసాయశాఖలో కోళ్ళప్రదర్శనశాఖవారికి వ్రాసి తెలుపుకొనవలెను.

గౌ॥ రెసిడెంటుగారు

గౌ॥ హైదరాబాదు రెసిడెంటుగారు నీలగిరినుండి భార్యాసమేతముగ ౧౯జూన్‌నాడు హైదరాబాదుకు తిరిగివచ్చిరి.

కష్టహోస్టల్ - కమ్మంమెట్టు

౧౨-౬-౪౧ ఫ

హాస్టల్‌నందుండు విద్యార్థులకు యథాప్రకారం శ్రీ విద్యాశాఖనాజింగారిదయవల్ల, పాఠశాలకురానిచ్చుటకు అనుమతిలభించినది.

హాస్టల్‌నియమములకు బద్ధులైయుండదలచినవిద్యార్థులు. అడ్వాన్సు రు ౫ చెల్లించిన జులైనెలలో మినహాయింపబడును. భోజనఖర్చులకుగాను ప్రతినెల ౫ తారీఖులోగ రు రా కట్టనివిద్యార్థులకు అన్నంపెట్టబడదు. తక్కువఖర్చుతో ఆటలు మొదలగుఎక్కువ సౌకర్యములుకలుగచేసి దురభ్యాసములకు తావులేకుండచేయబడినవి.

కే. రోశయ్య

అధ్యక్షులు

హైద్రాబాదులోని ఆంధ్ర గ్రంథాలయముల లో వేమన ఆంధ్రభాషానిలయము చక్కగా భాషాప్రచారము చేయుచానిలో నొక్కటియైయున్నది. ఈనిలయము ౧౯ సంవత్సరములనుండి అద్దె ఇంటిలోనుండుచుండెను. ఇప్పుడు అనుకూలమగు ప్రదేశమునుసంపాదించి అందిప్పుడు సొంతభవన నిర్మాణమునకు పని ప్రారంభింపబడినది.

మైసూరు కల్యాణము

మహారాజు గారి చెల్లెలి పాణిగ్రహణము

మైసూరు మహారాజా గారిచిన్నచెల్లెలు మహారాజకుమారి శ్రీ జయచాముండి అమ్మణ్ణిఅవారు గారికి, భరతపూరు మహారాజాగారయిన బ్రజేంద్రస్వాయి బ్రజేంద్రసింగుసాహేబు బహద్దరు జంగుగారితో వివాహం అతివైభవంగా జరిగింది- అనేకమందిసంస్థానాధిపతులు, ప్రముఖులు, సంస్థానోద్యోగులు యీ వివాహానికి వెళ్లినారు.

డా॥ భగవాన్‌దాసుగారు

కేవారెనులో డా. భగవానుదాసుగారి ఆరోగ్యం చాలా చెడిపోయి ప్రమాదస్థితిలో నున్నట్లు తెలియుచున్నది ఉష్ణం౧౦౫డిగ్రీలకు హెచ్చింది. వారివ్యాధికి శస్త్రచికిత్స అత్యవసరంఅని డాక్టర్లు చెప్పుచున్నారు.ఆయన అశస్త్రచికిత్స భరించేస్థితిలో లేదు.

జాగీరుదార్ల సంఘము

౧౮అర్దాదునాడు జాగీరుదారుసంఘం వారు యీక్రిందితీర్మానములుజేసినారు-

౧ ఈసంఘములో జాగీర్దార్లందరును విధిగా చేరునట్లుచేయునంతవరకు సంఘోద్దేశములునెరవేరజాలవు, ఆయోధ్యాపరగణాలోని తాలూకాదార్లను నిర్బంధముగ సంఘములోచేరునట్లేర్పాటుజేసినారు. అదేవిధముగా యిక్కడకూడ జాగీర్దార్లను సంఘములోచేరునట్లు నిర్బంధించి వారిఆదాయమునుండి ప్రతిగంపూపాయిలలో రెండణాలప్రకారంమాత్రమే సంఘానికిచందాలుజేసియిప్పించినచో ఏటేటంలక్ష౨౬వేలరూపాయిలు వసూలగును. ఇట్టిప్రణాళికను జాగీర్దారుసంఘమువారు ప్రభుత్వమువారిచే అంగీకరింపజేయవలెను.

౨ ప్రతిసంవత్సరము ఒకమారు జాగీర్దార్ల మహాసభచేయించవలెను. అందుజాగీర్దార్లుకాని వారిచేగూడ ఉపన్యాసములిప్పించవచ్చును

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn, Editor- S. Prathapa Reddy B. A B.L.